teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 151 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 26 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## త్వరలో 35 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తాం

**అన్ని శాఖల్లో ఖాళీలను భర్తీ చేస్తాం**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి**



హైదరాబాద్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో అన్ని శాఖల్లో ఖాళీలను భర్తీ చేస్తామని మరో 35 వేల పోస్టులకు త్వరలో నోటిఫికేషన్ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను సీఎం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ఉద్యోగాల కోసం విద్యార్థులు పోరాటాలు చేశారని.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులకు అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో 60 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. తెలంగాణలో

మిగతా 2 లో



## కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో వెలుగులోకి

# కొత్త కోణం

**తీసుకున్న లోన్లతో బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్స్**

**వచ్చిన డబ్బును మెయింటెనెన్స్ కోసం వాడినట్లు వెల్లడి**


**నిధుల సేకరణ, బిల్లుల చెల్లింపులపై కమీషన్ ఆరా**

**విచారణలో కార్పొరేషన్ అండ్ జనరల్ అకౌంట్స్ అధికారులు**

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో ఏర్పాటైన పీసీ ఘోష్ కమిషన్ బహిరంగ విచారణ కొనసాగిస్తోంది. బుధవారం విచారణకు కాళేశ్వరం కార్పొరేషన్ అండ్ జనరల్ అకౌంట్స్ అధికారులు హాజరయ్యారు. కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్ ఆఫీసర్ వెంకట అప్పారావు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పద్మావతి, డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్ చీఫ్ ఫణి భూషణ్ శర్మను కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. నిధుల సేకరణ, బిల్లుల చెల్లింపులు, కాళేశ్వరం ప్రాజెక్టు




మిగతా 2 లో




## మరో డీఎస్సీ నోటిఫికేషన్‌కు సిద్ధమవుతున్న సర్కార్

**ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు**

**జాబ్ క్యాలెండర్ ప్రకారమే ముందుకు వెళ్లనున్నట్లు సమాచారం**

మరో డీఎస్సీ వేసేందుకు సర్కారు సిద్ధమవుతున్నది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తున్నది. ఇప్పటికే ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారమే ముందుకు వెళ్లాలని భావిస్తున్నది. రాష్ట్రంలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న డీఎస్సీ 2023 ప్రక్రియ కొనసాగుతున్నది.




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): ఇప్పటికే ఆన్‌లైన్‌లో పరీక్షలు పూర్తికాగా, ప్రిలిమినరీ కీని స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు రిలీజ్ చేశారు. త్వరలోనే ఫైనల్ కీతోపాటు జీఆర్ఎల్ కూడా రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 1: 30 టీచర్ స్టూడెంట్ రేషియో ఉండాల్సి ఉండగా, రాష్ట్రంలో మాత్రం 1: 16 రేషియో ఉంది. రేషనలైజేషన్

మిగతా 2 లో



## మూసి ఆక్రమణల తొలిగింపుకు ప్రత్యేక కార్యాచరణ

**1,600 ప్రైవేటు వ్యక్తుల నిర్మాణాలు ఉన్నట్లు గుర్తింపు**

**మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): మూసీ ఆక్రమణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ తెలిపారు. ఇదే విషయమైన బుధవారం

మిగతా 2 లో

## దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు

**ఏర్పాటుకు అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి**


**వివిధ స్థాయి కమిటీల ఏర్పాటు**

**విధివిధానాల రూపకల్పనకు సూచనలు**




హైదరాబాద్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక కోసం దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మిగతా 2 లో




## విద్యా వ్యవస్థపై శాఖ కీలక నిర్ణయం

**ప్రతి మండలానికి ఎంఈవో ఉండేలా సర్కార్ చర్యలు**

**సీనియర్ హెడ్మాస్టర్లకు ఇన్‌చార్జి బాధ్యతలు**

**స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో మరో కీలక నిర్ణయం తీసుకున్నది. స్కూళ్లపై మరింత పర్యవేక్షణ పెంచేందుకు గానూ ప్రతి మండలానికి ఒక మండల విద్యాశాఖ

మిగతా 2 లో

## బతుకమ్మ చీరలు కాకుండా కొత్త కానుక

**చీరలకు బదులుగా ₹500 ఇవ్వాలని పరిశీలన**



తెలంగాణలో బతుకమ్మ పండగ సందడి ప్రారంభంకానుంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత తొలి బతుకమ్మ పండగకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది. ఈ చీరల పట్ల కొంతమంది మహిళలు హర్షం వ్యక్తం చేస్తే.. కొంతమంది నుంచి వ్యతిరేకత వచ్చింది.

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): అయితే ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరింది. అయితే ఈ సారి బతుకమ్మ పండగకు బతుకమ్మ చీరలు కాకుండా కొత్త కానుక ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈసారి బతుకమ్మ చీరలకు

మిగతా 2 లో




## హైడ్రాకు సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

**కొత్తగా వివిధ కేటగిరిల్లో 169 పోస్టుల ఏర్పాటు**

**డిప్యూటేషన్‌పై సిబ్బంది నియామకం**

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ విపత్తు నిర్వహణ - ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ సంస్థ (హైడ్రా)కు సిబ్బందిని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రాలో కొత్తగా వివిధ కేటగిరిల్లో 169 పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు



## సమయానికి దుకాణాలు మూసివేయాలి

**నిబంధనలు అతిక్రమిస్తే వ్యాపారులపై చర్యలు తప్పవు**

**సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ స్పష్టం**

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దుకాణాలు, ఫుడ్ కోర్టులు, వ్యాపార సముదాయాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, వైన్‌షాపులు కచ్చితమైన సమయపాలన పాటించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం

మిగతా 2 లో



## తెలంగాణలోని 14 జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం

**ఎల్లో అలర్ట్‌ను జారీ చేసిన వాతావరణ శాఖ**

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): కోస్తాకు సమీపంలో అల్పపీడనం కొనసాగుతోంది. కోసాంధ్రలో ఒకటి, రెండు చోట్ల భారీ వర్షాలు పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. తెలంగాణలోని 14 జిల్లాల్లో బుధ, గురు భారీ వర్షాలు కురిసే అవకాముందని ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. బుధవారం నిజామాబాద్, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల,

మిగతా 2 లో

## కలెక్టర్ నిర్ణయంపై 844 మంది జీపీ సెక్రెటరీలు నిరసన

**తొలిగించిన, సస్పెండ్ ఐన వారిని విధుల్లోకి తీసుకోనుటకు డిమాండ్**

**విధులలోకి తీసుకునే వరకు సెలవులో ఉంటాం**

**అవసరం అయితే పెన్ డౌన్ చేస్తాం : సెక్రెటరీలు**





## హైడ్రా తీరుపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వాఖ్యిలు

**కాంగ్రెస్ నేతలకు ఒక న్యాయం.. నిరుపేదలకు ఒక న్యాయమా..?**

**బుల్డోజర్లకు అడ్డుగా ఉంటా : కేటీఆర్**

.. వివరాలు 2లో

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నుండి ఖాళీ చేయించే ప్రయత్నం

### పెట్రోల్ బాటిల్‌తో నివాసితులు ఆత్మహత్యాయత్నం

### గ్రామంలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితి

### ఖాళీ చేయించొద్దని రెవెన్యూ సిబ్బందికి వేడుకోలు



జనగామ, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామంలో బుధవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అక్కడి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అక్రమంగా చొరబడి ఉంటున్న కొన్ని కుటుంబాలను ఖాళీ చేయించాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. కాగా వాళ్లు ఆందోళనకు దిగడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. తమను ఖాళీ చేయించొద్దని పాలకుర్తి రెవెన్యూ సిబ్బందిని వాళ్లు వేడుకున్నారు. అయినా అధికారులు బలవంతంగా ఖాళీ చేయించే ప్రయత్నం చేశారు. దీంతో పెట్రోల్ బాటిల్‌తో ఆత్మహత్యాయత్నం చేస్తామని బెదిరింపులకు దిగారు. తమలోనూ అర్హులైన వాళ్లం ఉన్నామని, తక్షణమే గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కొందరు మహిళలు డిమాండ్ చేస్తున్నారు. అయినా అధికారులు పోలీసుల సాయంతో వాళ్లను అడ్డుకుని ఖాళీ చేయించాలని యత్నిస్తున్నారు. గత బీఆర్ఎస్ హయాంలో ఇక్కడ 20 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించినట్లు తెలుస్తోంది.

## మరో డీఎస్సీ నోటిఫికేషన్ కు సిద్ధమవుతున్న సర్కార్

మొదటి పేజీ తరువాయి

చేస్తే చాలా పోస్టులు మిగిలిపోతాయని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్టుగానే అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసింది. దీన్ని అమలు చేసేందుకు ఇప్పటి నుంచే కసరత్తు మొదలుపెట్టింది. దీనికి అనుగుణంగా వచ్చే ఏడాది ఫిబ్రవరిలో డీఎస్సీ-2025 నోటిఫికేషన్ ఇవ్వాలని భావిస్తోంది. ఏప్రిల్ లేదా మే నెలలో పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే, ఇప్పటికే పలు సందర్భాల్లో ప్రభుత్వ పెద్దలు ఐదు వేల పోస్టులతో డీఎస్సీ వేస్తామంటూ ప్రకటనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైమరీ స్కూళ్లలో ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభించేందుకూ సర్కారు కసరత్తు చేస్తున్నది. ఈ బడుల్లో పాఠాలు చెప్పేందుకు డీఎస్సీ-2025 ద్వారా టీచర్లను తీసుకోవాలని భావిస్తున్నది.

**నవంబర్‌లో టెట్**

టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్)కు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తున్నది. నవంబర్ లో టెట్ నోటిఫికేషన్ ఇచ్చేందుకు అధికారులు ప్లాన్ చేస్తున్నారు. దరఖాస్తుల ప్రక్రియతో పాటు ప్రిపరేషన్‌కు మూడు నెలలు ఇవ్వనున్నారు. అనంతరం వచ్చేఏడాది జనవరిలో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించనున్నారు.

## సమయానికి దుకాణాలు మూసివేయాలి

మొదటి పేజీ తరువాయి

రాత్రిపూట సమయానికి దుకాణాలు మూసివేయాలని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని జోన్‌ల డీసీపీలు, డివిజన్ ఏసీపీలు, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలకు ఆదేశాలు జారీ చేశారు. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్స్ యాక్టు తెలంగాణ నిబంధనల ప్రకారం దుకాణ యజమానులు పాటించాల్సిన నిబంధనలు ఇక్కడ చూడవచ్చు.

**పనివేళలు ఉదయం 9 నుంచి రాత్రి 11 వరకు**

- క్లాత్‌స్టోర్స్, జువెల్లరీషాప్స్, సూపర్‌మార్కెట్లు, ఎలక్ట్రానిక్‌షాప్స్, సెల్‌ఫోన్ షాప్స్, కిరాణా అండ్ జనరల్ స్టోర్స్, బుక్‌స్టాల్స్ తదితర దుకాణాలు
- మద్యం దుకాణాలు: ఉదయం 10 నుంచి రాత్రి 11 వరకు
- బార్‌లు: జీహెచ్‌ఎంసీ పరిధితో పాటు చుట్టూ 5 కి.మీ. లోపు విస్తీర్ణం వరకు ఉదయం 10 నుంచి రాత్రి 12 వరకు, వారాంతాల్లో (శుక్ర, శని) - ఉదయం 10 నుంచి రాత్రి 1:00 వరకు
- ఫుడ్‌కోర్టులు ఉదయం 5 నుంచి రాత్రి 1 వరకు. షాప్స్ అండ్ ఎస్టాబ్లిషమెంట్ నిబంధనల ప్రకారం ఫుడ్ కోర్టులు (ఈటరీస్).. హొటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, ఐస్‌క్రీమ్స్ పార్లర్స్, బేకరీస్, టిఫిన్ సెంటర్లు, కాఫీషాపలు, టీస్టాళ్లు, పాన్‌షాపలు వంటివి గతంలో తెల్లవారుజామున 5 గంటల నుంచి రాత్రి 12 వరకు సమయపాలన పాటించేది. ఇటీవల ప్రభుత్వం ఆ నిబంధనలు సడలించి ఉదయం 5 గంటల నుంచి రాత్రి 1 గంట వరకు పొడిగించిందని స్పష్టం చేశారు. సిటీ కమిషనరేట్ పరిధిలో ఈ నిబంధనలు వెంటనే అమల్లోకి వస్తాయని సీపీ స్పష్టం చేశారు. నిబంధనలు పాటించకుండా ఎవరైనా ఉల్లంఘించినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## హైడ్రా తీరుపై మాజీ మంత్రి కేటీర్ సంచలన వాఖ్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్లో హైడ్రా వ్యవస్థ చెరువుల ఆక్రమణలు, ఎఫ్టిఎల్ పరిధి, బఫర్ జోన్ పరిధిలో ఉన్న ఆక్రమణలపైన కొరడా ఝుళిపిస్తున్న విషయం తెలిసిందే. అయితే హైడ్రా కూల్చివేతలతో బడా బాబులే కాదు సామాన్య ప్రజలు సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అకస్మాత్తుగా బుల్డోజర్లతో వచ్చి పేదల ఇళ్లను కూడా కూల్చివేతలకు పాల్పడుతున్నారని హైదరాబాద్లో అనేక కాలనీలలో ప్రజలు వాపోతున్నారు.

**రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్**

ఈ క్రమంలో తాజాగా పేదల ఇండ్లను కూలుస్తున్న హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా హైడ్రా బాధితులందరికీ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన ప్రకటించారు. సామాన్య ప్రజల కోసం తాను బుల్లోజర్లకు అడ్డంగా ఉంటానని మాజీ మంత్రి కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. అంతేకాదు నిరుపేదల ఇల్లు కూల్చివేస్తున్న క్రమంలో హైడ్రా బాధితులు అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో 40,000 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కట్టించామని కేటీఆర్ పేర్కొన్నారు. ఇదే సమయంలో రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. మంత్రుల ఇళ్ళు ఎఫ్.టి.ఎల్ పరిధిలోను, బఫర్ జోన్ పరిధిలోనూ ఉన్నాయని, ముందు వాటిని కూల్చాలంటూ సవాల్ విసిరారు.

**కాంగ్రెస్ నేతలకు ఒక న్యాయం.. నిరుపేదలకు ఒక న్యాయమా**

అంతేకాదు జిహెచ్ఎంసి, బుద్ధ భవన్ నాలాల పైన ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం లో ప్రభుత్వ భూములను అమ్మడానికి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నాడని సంచలన ఆరోపణలు చేశారు. ఎన్ కన్వెన్షన్ కు అనుమతి ఇచ్చింది కాంగ్రెస్సేనని పేర్కొన్న కేటీఆర్, హైడ్రా కూల్చివేతల పైన కాంగ్రెస్ నేతలకు ఒక న్యాయం నిరుపేదలకు మరొక న్యాయమా అంటూ ప్రశ్నించారు.

**బుల్డోజర్లకు అడ్డుగా తాను ఉంటానన్న కేటీఆర్**

నిరుపేదలు హైడ్రా కారణంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నగరంలోని ఎమ్మెల్యేలతో చర్చించి దీనిపై ఒక నిర్ణయానికి వస్తామని స్పష్టం చేశారు. పబ్లిసిటీ స్టంట్ లు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం ఎక్కువకాలం ప్రభుత్వాన్ని నడపలేదన్నారు.. నిరుపేదల పట్ల హైడ్రా ప్రతాపానికి వేదశ్రీ అనే ఒక బాలిక ఉదాహరణ అంటూ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుల్డోజర్లకు అడ్డుగా తాను ఉంటానని సామాన్య ప్రజల కోసం ప్రభుత్వంతో పోరాటం చేస్తామని తేల్చి చెప్పారు.

## కలెక్టర్ నిర్ణయంపై 844 మంది జీపీ సెక్రెటరీలు నిరసన

నల్లగొండ జిల్లా, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మండల అధికారులు, పంచాయతీ సెక్రెటరీలతో మాట్లాడటం జరిగింది. అలాగే గ్రామ పంచాయతీ గడ్డి కోత యంత్రాలు కొనక పోవడం అలాగే మొక్కలు పెంపకం, పారిశుద్ధ్యం, కంపోస్టు షెడ్ నిర్వహణ వంటి కారణాల వల్ల గుర్రంపోడు ఎంపీడీఓ పి.మంజులను అలాగే, విధులకు హాజరు కానీ పులిచెర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి కె నాగరాజు ను ఉద్యోగం నుంచి తొలగించడం, పారిశుద్ధ్యం క్రిమిటోరియం నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వాచ్య తండా గ్రామ పంచాయతీ సెక్రటరీ కె.స్వప్నని సస్పెండ్ చేశారు. దీనికి నిరసనగా వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఈ రోజు నల్లగొండ జిల్లాలోని 844 మంది గ్రామ పంచాయతీ సెక్రెటరీలు సెలవులు తీసుకుని నిరసన తెలిపారు. వారిని విధులలోకి తీసుకునే వరకు సెలవులో ఉంటామని అవసరం అయితే పెన్ డౌన్ చేస్తామని అన్నారు.గ్రామ పంచాయతీ లకు నిర్వహణకు బడ్జెట్ సరి అయిన సమయానికి రాకపోవడంతో ఇబ్బందులకు గురి అవుతున్నట్లు తెలిపారు.అలాగే మండలాల్లో ఉన్న అధికారిక వాట్సప్ గ్రూపుల నుండి ఎవరికి వారు ఎక్సిట్ అవుతున్నారు అని సమాచారం. మరి ఇదే విషయమై కలెక్టర్ వారి నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాల్సిందే. అలాగే వారికి గడ్డి యంత్రాలు,ఫాగ్ మిషన్లు కొనడానికి కూడా గ్రామ పంచాయతీ లలో బడ్జెట్ లేదు అని అప్పులు చేసి కొనుగోలు చేస్తున్నామని వాపోతున్నారు.ఇప్పటికే గ్రామాలలో సర్పంచులు లేక నానా అవస్థలు పడుతున్నట్లు సమాచారం.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో వెలుగులోకి కొత్త కోణం



మొదటి పేజీ తరువాయి

బడ్జెట్ ప్రిపరేషన్ అంశాలపై అధికారులను ఆరా తీశారు. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు, సిబ్బంది జీతాలు ఎవరు చెల్లించారు వంటి అంశాలపై ప్రశ్నించారు. అయితే కార్పొరేషన్ ద్వారా లోన్లు తీసుకుని బిల్లులు వెంటనే చెల్లించకుండా వాటిని బ్యాంకులలో ఫిక్స్ డిపాజిట్లు చేశామని వాటి ద్వారా వచ్చిన డబ్బులను కాళేశ్వరం కార్పొరేషన్ ఆఫీస్ మెయింటెనెన్స్ కోసం వాడినట్లు వెంకట అప్పారావు కమిషన్ తెలిపారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి రుణాల ద్వారా వచ్చే వడ్డీ నిధులను జీతాలుగా ఎలా తీసుకుంటారని అధికారులను కమిషన్ చీఫ్ ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ లో కాంట్రాక్ట్,




డిప్యూటేషన్ పై వచ్చే వారు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నట్లుగా చెప్పారు. కాళేశ్వరం కార్పొరేషన్ ట్రేడింగ్ బ్యాలెన్స్ అకౌంట్స్ ప్రతి సంవత్సరం చెక్ చేస్తారా? లోన్లు ఎవరి ఆదేశాల మేరకు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. దీనికి చీఫ్ సెక్రటరీ అదేశాలు, కార్పొరేషన్ బోర్డు ఆమోదం అనంతరమే లోన్లు తీసుకున్నట్లు వివరించారు. రుణాలు తీసుకున్నాక ఎవైనా అసెట్స్ వచ్చాయా అని పీసీ ఘోష్ అడిగిన ప్రశ్నకు అధికారులు బదులిస్తూ.. ప్రస్తుతం కాళేశ్వరం కార్పొరేషన్ కు ఎలాంటి ఆదాయం, అసెంట్స్ లేదని బదులిచ్చారు.

# మూసి ఆక్రమణల తొలిగింపుకు ప్రత్యేక కార్యాచరణ

మొదటి పేజీ తరువాయి

ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ సుందరీకరణలో భాగంగా మూసీలో ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన దాదాపు 1,600 నిర్మాణాలను సర్వే ద్వారా గుర్తించినట్లు తెలిపారు. ఈ నిర్మాణాలను తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, ఇందుకోసం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణను రూపొందించినట్లు దాన కిషోర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసి పునరావాసం కల్పిస్తామని ప్రకటించారు. దాదాపు 15 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లను మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్‌లో నివసిస్తున్న కుటుంబాల పునరావాసానికై రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని దాన కిషోర్ తెలిపారు.



రివర్ బెడ్లో ఉన్న నిర్మాణాలకు సంబంధించి పునరావాస కార్యాచరణకై సంబంధిత జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు రూపొందించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించి పునరావసం కల్పించిన తర్వాతనే ఈ నిర్మాణాల తొలగింపు కార్యక్రమం ప్రారంభమవుతోందన్నారు. బఫర్ జోన్‌కు సంబంధించి భూ సేకరణ, పునరావాస చట్టం ప్రకారం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని దాన కిషోర్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి వచ్చిన తరువాత చట్ట ప్రకారం నష్ట పరిహారం ఇస్తామన్నారు. ఆ తరువాత మాత్రమే భూసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని దాన కిషోర్ తెలిపారు. మూసీ పరిధిలోని నిర్వాసితులు అనవసరమైన అపోహలకు లోను కావొద్దని, అర్హులందరికీ పునరావాసం కల్పించడం జరుగుతుందన్నారు.

## దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు

మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. గ్రామ, వార్డు, మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు విధివిధినాలను ఒకట్రెండు రోజుల్లో రూపొందించాలని సూచించారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు దకాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సచివాలయంలో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే తెలంగాణ




వెనుకబడిందని, ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ఠంగా రాష్ట్రానికి ఇండ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎంఏవై కింద రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను రాబట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో డాటాను ఎప్ప టికప్పుడు అప్‌డేట్ చేయాలని చెప్పారు. పెద్ద సంఖ్యలో ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తే ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు తెలపగా అవసరమైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని సూచించారు. రాజీవ్ స్వగృహలో నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇండ్లను వేలం వేయాలని తెలిపారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా ఎందుకు అప్పగించ లేదని ప్రశ్నించారు. వెంటనే అర్హులకు ఇండ్లను అప్పగించాలని చెప్పారు. హైదరాబాద్ నగరంలో నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, అర్హులైనవారికి అప్పగించాలని సూచించారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం ప్రిన్సిపల్ కార్యదర్శి వీ శేషాద్రి, సీఎం కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాశ్, తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఎండీ వీపీ గౌతమ్ పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు కాకుండా కొత్త కానుక యోచనలో సర్కార్



మొదటి పేజీ తరువాయి

బదులుగా రూ. 500 ఇవ్వాలని సంబంధిత వివరాలు కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని సమాచారం. బతుకమ్మ పండగ అనేది తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండగ. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ నుంచి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తోంది. ఫ్రీ బస్సు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రూ. 2500 మహిళల ఖాతాల్లో జమ చేయడం వంటివాటిపై కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తోంది. అయితే మరో పది రోజుల్లో బతుకమ్మ పండగ మొదలుకానుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన చీరలకు బదులుగా ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ. 500 నగదు ఇచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. రూ. 500 లేదంటే ఆపైనా అందించేందుకు కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఎందుకంటే గత ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరల్లో నాణ్యత కొరవడిందనే వార్తల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది రేవంత్ రెడ్డి సర్కార్. ఇక ఈ నగదును కూడా మహిళల ఖాతాల్లో జమ చేయడానికి రేషన్ కార్డును ప్రాతిపాదికన తీసుకునే విధంగా ప్లాన్ చేస్తోంది. వారి చేతికి ఇవ్వాల అని కూడా పరిశీలన చేస్తోందని సమాచారం. డ్వాక్రా గ్రూపుల ద్వారా ఈ కానుక అందించే ప్రయత్నం చేస్తోంది. అయితే ఈ విషయంపై మరో మూడు రోజుల్లో క్లారిటీ వస్తుందట. ఇప్పటికే చేనేత వారికి కూడా చీరలకు ఆర్డర్ ఇచ్చినట్లు సమాచారం. ఇది చేనేతకు ఉపాధిని కూడా అందిస్తోంది. ఒకవేళ చీరలకు బదులుగా నగదు ఇచ్చినట్లయితే చేనేత కార్మికల ఉపాధికి అడ్డుగా మారుతుంది. కాబట్టి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సిందే.

## విద్యా "వ్యవస్థపై" శాఖ కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

అధికారి (ఎంఈవో) ఉండేలా చర్యలు తీసుకున్నది. మండలాల్లోని సీనియర్ హెడ్మాస్టర్లకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలో 632 మండలాలు ఉండగా, వాటిలో 16 మండలాల్లోనే రెగ్యులర్ ఎంఈవోలు ఉన్నారు. ఇటీవల ప్రభుత్వం టీచర్లకు బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ నిర్ణయించింది. దీంతో ఇన్‌చార్జి ఎంఈవోలుగా ఉన్న చాలామంది హెడ్మాస్టర్లు.. ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్కూళ్లపై మరింత పర్యవేక్షణ పెంచేందుకు మండలానికి ఒకరినే ఇన్‌చార్జి ఎంఈవోగా నియమించాలని నిర్ణయం తీసుకున్నది. దీనికి తగ్గట్టుగానే 609 మండలాలకు ఇన్‌చార్జిలతోపాటు 16 మండలాలకు రెగ్యులర్ ఎంఈవోలకు బాధ్యతలు అప్పగించింది. ఇటీవల ప్రభుత్వం టీచర్లకు బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ నిర్ణయించింది. దీంతో ఇన్‌చార్జి ఎంఈవోలుగా ఉన్న చాలామంది హెడ్మాస్టర్లు.. ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్కూళ్లపై మరింత పర్యవేక్షణ పెంచేందుకు మండలానికి ఒకరినే ఇన్‌చార్జి ఎంఈవోగా నియమించాలని నిర్ణయం తీసుకున్నది. దీనికి తగ్గట్టుగానే 609 మండలాలకు ఇన్‌చార్జిలతోపాటు 16 మండలాలకు రెగ్యులర్ ఎంఈవోలకు బాధ్యతలు అప్పగించింది. ఇప్పటివరకూ ఒక్కో ఇన్‌చార్జి ఎంఈవోకు 4 నుంచి 10 మండలాల బాధ్యతలు ఇచ్చేవారు. దీంతో ఆయా మండలాల్లోని స్కూళ్లపై పర్యవేక్షణ కొరవడింది. రెగ్యులర్ ఎంఈవోలకు 19 ఏండ్ల తర్వాత బదిలీలు చేపట్టారు. కాగా, మరో ఏడు కొత్త మండలాలు ఐఎఫ్‌ఎంఐఎస్ వెబ్ సైట్‌లో అప్‌డేట్ కాలేదు. దీంతో ఆయా మండలాల నియామకం పెండింగ్ లో పెట్టారు. కాగా, సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని హెడ్మాస్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజభాను చంద్రప్రకాశ్, రాజగంగారెడ్డి, టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కటకం రమేశ్, మారెడ్డి అంజిరెడ్డి స్వాగతించారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. ఇదిలా ఉండగా, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులు కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని లోకల్ కేడర్ గవర్నమెంట్ టీచర్స్ అసిసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాచారి అన్నారు.

## హైడ్రాకు సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

మొదటి పేజీ తరువాయి

చేసింది. వివిధ విభాగాల్లో డిప్యూటేషన్‌పై సిబ్బంది నియామకం చేపట్టింది. కాగా, హైడ్రాకు పూర్తిస్థాయి స్వేచ్ఛ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల ఉన్న చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో, నాలాలపై ఉన్న అక్రమ కట్టడాల కూల్చివేతల విషయంలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, రెవెన్యూ, నీటిపారుదల తదితర శాఖలకు ఉన్న విశేష అధికారాలను హైడ్రాకు ఇవ్వాలని నిర్ణయించింది. ఓఆర్‌ఆర్‌కు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లోని 24 పురపాలికలు, 51 గ్రామ పంచాయతీల పరిధిలో అన్ని శాఖలకు ఉన్న స్వేచ్ఛ(అధికారాలు)ను హైడ్రాకు కల్పించేలా నిబంధనలను సడలించింది. వివిధ విభాగాలకు చెందిన 169 మంది అధికారులను హైడ్రాలో నియమించింది.

## తెలంగాణలోని 14 జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం

మొదటి పేజీ తరువాయి

రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. గురువారం నిజామాబాద్, జగిత్యాల, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది.

## త్వరలో 35 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తాం

మొదటి పేజీ తరువాయి

మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువ. తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా నిరుద్యోగం ఎక్కువగా ఉంది అని సీఎం రేవంత్ అన్నారు. నిరుద్యోగుల దశ, దిశ నిర్దేశించడానికి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద నిధులు ఇస్తున్నాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నిరుద్యోగులకు శిక్షణ ఇస్తారు. ఉద్యోగాలు రాక తెలంగాణ యువత డ్రగ్స్, గంజాయిలకు బానిసలుగా మారుతున్నారు. పరిశ్రమలకు, నిరుద్యోగులకు మధ్య గ్యాప్ ఉంది. అని సీఎం రేవంత్ తెలిపారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## భారత్ కు దూరమేనా....

అనుర కుమార దిసనాయకే... వామపక్ష భావాలున్న ఒక నాయకుడు శ్రీలంక అధ్యక్షుడిగా ఎన్నికవడం ఇదే తొలిసారి. అనుర కుమార దిసనాయకే, జనతా విముక్తి పెరమునె (జేవీపీ) పార్టీకి చెందినవారు. లోతైన వామపక్ష భావజాలం కలిగిన పార్టీగా జేవీపీ పేరుగాంచింది. ఎక్కువగా మధ్యేవాద, మితవాద నాయకులే పాలిస్తున్న శ్రీలంకను ఇప్పుడు ఒక వామపక్ష నాయకుడు పాలించనుండటం అక్కడి రాజకీయల్లో వచ్చిన చెప్పుకోదగిన మార్పు. జేవీపీకి ఉన్న భారత వ్యతిరేక వైఖరి.. వామపక్ష ధోరణి కారణంగా దిసనాయకే ప్రభుత్వం ఇప్పుడు శ్రీలంకను చైనాకు చేరువ చేసి, భారత్‌కు దూరం చేస్తుందా? అనేది చాలామందికి కలుగుతున్న ప్రశ్న. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 38 మంది అభ్యర్థులు పోటీ చేశారు. కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి శ్రీలంక చరిత్రలో తొలిసారి ప్రాధాన్యత ఓట్లను లెక్కించాల్సి వచ్చింది. దిసనాయకే, పొరుగు దేశాలైన చైనా, భారత్‌లతో ఎలా వ్యవహరిస్తారనేది కీలకంగా మారనుంది. జనతా విముక్తి పెరమునెకి భారతదేశంపై అనుకూల దృక్పథం లేదు. లంక అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి అనుర కుమార దిసనాయకే అందరి దృష్టినీ ఆకర్షించారు. గత ఎన్నికల్లో కేవలం 3 శాతం ఓట్లకే పరిమితమైన ఈయన, ఈసారి ఏకంగా అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్నారు. అనుర కుమార దిసనాయకే 1968 నవంబర్ 24న అనురాధపురం జిల్లాలోని తంబుతెగామ ప్రాంతంలో జన్మించారు. తంబుతెగామ కామినీ మహా విద్యాలయం, తంబుతెగామ సెంట్రల్ కాలేజీలో చదువుకున్నారు. ఆ తర్వాత పెరదేనియా యూనివర్సిటీలో చేరారు. అనుర కుమారకు చదువుకునే రోజుల నుంచే రాజకీయాలపై ఆసక్తి ఉండేది. ఈయన 19 ఏళ్ల వయసులో, శ్రీలంకలోని వామపక్ష పార్టీ జనతా విముక్తి పెరమునె(జేవీపీ)లో చేరారు. అనంతరం పెరదేనియా యూనివర్సిటీ నుంచి బయటికొచ్చేసి, కెళని యూనివర్సిటీలో చేరారు. జేవీపీ ఈయన్ను సోషలిస్ట్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ నేషనల్ ఆర్గనైజర్‌గా నియమించింది. ఆ పార్టీ సెంట్రల్ వర్కింగ్ కమిటీలోనూ చోటు కల్పించింది. 2000లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి తొలిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ముఖ్యంగా 1980లలో, శ్రీలంక వ్యవహారాల్లో భారతదేశ ప్రమేయాన్ని ఆ పార్టీ తీవ్రంగా విమర్శించింది. శ్రీలంక అంతర్యుద్ధం సమయంలో తమిళ వేర్పాటువాద ఉద్యమాలకు మద్దతు ఇవ్వడంలో భారత్ పాత్ర వారికి నచ్చలేదు. శ్రీలంక విషయంలో భారత్ ఆధిపత్య వైఖరిని ప్రదర్శించిందని జేవీపీ ఆరోపించింది. వామపక్ష ధోరణి కారణంగా దిసనాయకే సహజంగా భారత్ కంటే చైనా వైపు ఎక్కువ మొగ్గు చూపుతారనేది సాధారణ భావన. శ్రీలంక పట్ల భారత్ అనుసరిస్తున్న విధానాన్ని కూడా జనతా విముక్తి పెరమునె చాలా కాలం విమర్శించింది. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ప్రచారం చివరి దశలో సెప్టెంబర్ 16న జరిగిన రాజకీయ చర్చా కార్యక్రమంలో భారత్‌పై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ తాను అధ్యక్షుడిగా ఎన్నికైతే శ్రీలంకలో అదానీ గ్రూపు పెట్టుబడులున్న పవన విద్యుత్ ప్రాజెక్టును రద్దు చేస్తానని ఆయన అన్నారు. శ్రీలంక సార్వభౌమత్వానికి ఈ ప్రాజెక్ట్ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలన్నీ అనుర కుమార దిసనాయకేపై భారత్‌కు వ్యతిరేకి అనే ముద్ర వేశాయి. భారత్‌పై జేవీపీకి వ్యతిరేక వైఖరి ఉన్నప్పటికీ, 'దిసనాయకే'ను భారత విధానకర్తలు దూరం పెట్టలేదు. భారత్ కొంతకాలం నుంచి దిసనాయకేతో సంప్రదింపులు జరుపుతోంది. ఈ ఏడాది ఆరంభంలో ఆయనను భారత్‌కు ఆహ్వానించింది. భారత్‌లోని కీలక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. శ్రీలంక కొత్త అధ్యక్షుడితో సంబంధాలు కొనసాగించడానికి భారత్ ఆసక్తితో ఉందని దీన్నిబట్టి అర్థం అవుతోంది. తమ పొరుగు దేశాల్లో జరిగే పరిణామాల గురించి భారత్ ఎప్పుడూ జాగ్రత్తగా ఉంటుంది" అని ప్రొఫెసర్ జేవియర్ అన్నారు. భారత ప్రభుత్వం ఫిబ్రవరిలో దిసనాయకేను దిల్లీకి ఆహ్వానించింది. ఆయన అప్పుడు పంజాబ్‌లో కూడా పర్యటించారు. చాలామంది ప్రముఖ నేతలను కలిశారు. భారత్ పట్ల జేవీపీకి ఉన్న చారిత్రక వైఖరి గురించి వారికి స్పష్టంగా తెలుసు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల విషయంలో భారత్ మొదటి నుంచి అప్రమత్తంగానే ఉంది. అధ్యక్ష ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, ఎన్నికల ప్రక్రియ జరుగుతున్నప్పుడు శ్రీలంకలోని భారత రాయబారి సంతోష్ ఝా మాట్లాడుతూ.. "మేం ఏ అభ్యర్థికీ మద్దతు ఇవ్వడం లేదు. ఎవరు గెలిచినా కొత్త అధ్యక్షుడితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. దిసనాయకేను సంతోష్ ఝా వ్యక్తిగతంగా కలవడం అనేది శ్రీలంక కొత్త ప్రభుత్వంతో కలిసి పనిచేయాలనే భారత ప్రభుత్వ ఉద్దేశాన్ని చాటుతోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దిసనాయకేకు శుభాకాంక్షలు తెలిపారు. దిసనాయకే, భారత్‌ల మధ్య కీలక వివాదాంశం శ్రీలంకలోని అదానీ పవన విద్యుత్ ప్రాజెక్ట్. 2023 ఫిబ్రవరిలో ఈ ప్రాజెక్టును ఆమోదించారు. తన ఎన్నికల ప్రచార సభల్లో దిసనాయకే ఈ ప్రాజెక్టును ప్రస్తావించారు. శ్రీలంక సార్వభౌమత్వానికి ఈ ప్రాజెక్ట్ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ఈ ప్రాజెక్టులో 442 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 3,700 కోట్లు) పెట్టుబడి పెడుతోంది. మన్నార్, పూనగారిలో విండ్ ఫార్మ్‌ను అభివృద్ధి చేస్తోంది. పర్యావరణం, విద్యుత్ అధిక ధరల కారణంగా అనేక వర్గాల నుంచి ఈ ప్రాజెక్టుపై వ్యతిరేకత వ్యక్తమవుతోందిఇప్పుడు దిసనాయకే కూడా ఈ ప్రాజెక్టును వ్యతిరేకించడంతో భారత వ్యతిరేక వైఖరిని అనుసరించే అవకాశం ఉందని కొందరు అంచనా వేస్తున్నారు. 'అదానీ ప్రాజెక్టు విషయానికొస్తే అదొక వివాదాస్పద అంశం. జేవీపీ మాత్రమే కాకుండా పర్యావరణ బృందాలు, ఇతర రాజకీయ పార్టీలు కూడా దీనిపై ఆందోళనల వ్యక్తంచేశాయి. కాబట్టి ఈ విషయంలో దిసనాయకే వ్యతిరేకతను మొత్తంగా భారత వ్యతిరేక వైఖరిగా చూడకూడదు. మోదీ, అదానీలు ఈ ప్రాజెక్టును పునఃపరిశీలించాలి" అని కొలంబో యూనివర్సిటీ ఎమెరిటస్ ప్రొఫెసర్ జయదేవ ఉయాంగోడ అన్నారు. ఈఅంశంపై జాఫ్నా యూనివర్సిటీకి చెందిన అహిలాన్ కదిర్‌గామర్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి

### – సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను




నేరేడుచర్ల, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే చిత్తశుద్ధితో అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను అన్నారు. మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో జరిగిన సిపిఎం గ్రామశాఖ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న నేటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వకపోవడం వ్యవసాయ కార్మికులను మోసం చేయడమేనని ఆరోపించారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ పథకం ఇంటి నిర్మాణం, వృద్ధులు,వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కల్లూరు సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా బుడిగ ధనుంజయ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఎం నాయకులు బుడిగ లింగయ్య, కటికోల అంజయ్య, ఉబ్బెల్లి వెంకటయ్య,సిరికొండ శ్రీను, రెడ్డిపల్లి సైదులుసిరికొండసత్యం, పగిడిపల్లి రమణ, పల్లెపంగా బాబు, పగిడిపల్లి సైదులు, జూలకంటి సీతన్న, బుడిగే రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ♦ బస్తి దావఖానా తనిఖీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్



నేరేడుచర్ల, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): బస్తి దావఖానాలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు. బుధవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని రాంపురంలోని బస్తి దావఖానాను తనిఖీ చేసి మాట్లాడారు. దవఖానాలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి డాక్టర్ సాయిరా%శ్% ను అడిగి తెలుసుకున్నారు దావఖానాలో సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నట్లు మందులు కూడా ప్రాథమిక ఆరోగ్య




కేంద్రం నుండి సరఫరా కావడం లేదని డాక్టర్ సాయిరాం చైర్మన్ ప్రకాష్ దృష్టికి తీసుకురాగా డిఎంహెచ్ఓ కోటచలంతో ఫోన్లో మాట్లాడారు. త్వరలో బస్తి దావఖాన కు సరిపడా సిబ్బందిని నియమిస్తామని మందులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ హామీ ఇచ్చినట్లు మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ తెలిపారు. దవఖానాలో నీటి సౌకర్యం కూడా లేక ఇబ్బందులు పడుతున్నట్లు డాక్టర్ తెలపడంతో వెంటనే మున్సిపల్ సిబ్బందితో బోర్ నుండి వాటర్ ట్యాంకు కు నీటిసరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొనతంచిన వెంకట్ రెడ్డి 8వ వార్డ్ కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, నగేష్ తదితరులులు ఉన్నారు.

## ట్రాన్స్ఫర్ షెడ్ లను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): హనుమకొండలోని బాలసముద్రంలో ఉన్న మున్సిపాలిటీ వాహన మరమత్తుల (వెహికిల్ షెడ్), ట్రాన్స్ఫర్ షెడ్ లను పరిశీలించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు మేయర్ గుండు సుధారాణి. నిన్న జరిగిన సర్వసభ్య సమావేశంలో జరిగిన అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే మరమ్మత్తుల కోసం ఆగి ఉన్న వాహనాలను ఎమ్మెల్యే గారు పరిశీలించారు. చిన్న చిన్న వాహనాల ద్వారా సేకరించిన చెత్తను షెడ్ నుంచి భారీ వాహనాలకు తరలించే క్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలకి ఇబ్బంది కలుగుతున్న తరుణంలో ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. మరమ్మత్తుల కోసం ఉండే వాహనాలకు వీలైనంత త్వరగా మరమ్మతులు జరిపి విధులకు పంపించాలని కార్మికులకు తెలిపారు. సరైన రోడ్డు లేకపోవడంతో భారీ వాహనాలు ఆలస్యంగా వెళ్లడం పట్ల ట్రాన్స్ఫర్ స్టేషన్ లో సీసీ రోడ్డు నిర్మాణం ప్రది పాదనలో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డంపు యార్డ్ వెళ్లే మార్గంలో బాలసముద్రం పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతుందని ప్రత్యామ్నాయ మార్గం కూడా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. గత కొద్దీ రోజులుగా మరమ్మత్తుల్లో ఉన్న పోతన నగర్ ట్రాన్స్ఫర్మర్ స్టేషన్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. విధులకు హాజరుకాని డ్రైవర్, కార్మికుల పట్ల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ప్రజలకు శుద్ధి చేసిన మంచి నీటిని అందించాలి

### – రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని అందించేందుకు సంబంధిత అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని, కలిసికమైన మంచినీటిని అందించిన పక్షంలో పలు రకాల వ్యాధుల బారిన పడవలసి వస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ– శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి మంత్రి సీతక్క గ్రామీణ మంచినీటి సహాయకులు, నీటి నాణ్యత, పరిరక్షణ అనే శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మంచినీటి సరఫరా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా రాష్ట్రవ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, నేటి నుండి నాలుగు రోజులపాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో సంబంధిత శాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గ్రామీణ మంచినీటి శాఖ అధికారులు నిత్యం గ్రామాలలో పర్యటిస్తూ నీటి సరఫరా పై దృష్టి సారించాలని, పైపులైలను పరిశీలించి నీటిని సరఫరా చేయాలని సూచించారు. కలుషితమైన నీటిని సేవించడం వలన అనేక గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, మూత్రపిండాలు చెడిపోవడం, క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సరఫరా విషయంపై ఎలాంటి ఆరోపణలు వచ్చిన సంబంధిత అధికారులు వెంటనే పత్రికా ముఖంగా వివరణ ఇవ్వాలని, కొందరు కావాలనే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. మానవునికి గాలి ఎంత అవసరమో శుద్ధమైన మంచినీటిని సేవించడం అంత అవసరమని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం మంచినీటి కోసం విడుదల చేస్తున్న ప్రతి పైసా ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు చూసుకోవాలని, నామమాత్రంగా నిర్లక్ష్యంగా పనులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ, గంగారం మండలాలకు మంచినీటి సరఫరా చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని, జిల్లాలోని కొన్ని మండలాల్లో సైతం పనులు పూర్తి చేసి నీటిని అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, సంపత్ రావు ( ఇన్చార్జి ), ఆర్ డబ్లు ఎస్ ఈ మల్లేశం, ఈ ఈ మాణిక్యం, డి ఈ సునిత, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ములుగు, వెంకటపూర్ మండలం లోని గ్రామాల మంచి నీటి సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగు పంటలపై చీడ పీడలు సస్యరక్షణ అవగాహన



### – రైతులు పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి: శ్రీధర్ రెడ్డి

నేరేడుచర్ల, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో వరి పైరు సాగు చేసే పొలాలను పరిశీలించడం జరిగింది. రైతులకు వరి పైరులో సస్యరక్షణ చర్యలు గురించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది మరియు ఈ సమయంలో ఆశించే చీడపీడలను ఎలా నివారించాలో కూడా రైతుల వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి డా. షేక్ జావేద్ వ్యవసాయ విస్తరణ అధికారి నిర్మల మరియు రైతులు పాల్గొనడం జరిగింది

## వాహనాల వేలం ద్వారా ఆదాయం రూ.3,67,084






### పరకాల ఎక్సయిజ్ స్టేషన్ సీఐ తాతాజీ

పరకాల, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): బుధవారం హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలోని పరకాల ఎక్సయిజ్ స్టేషన్ నందు వాహనాల వేలం నిర్వహించడం జరిగింది. ఈ వేలం నందు (16) ద్విచక్ర వాహనాలు వేలం వేయడం జరిగింది. ఈ (16) ద్విచక్ర వాహనాల విలువ (%వీఎ×% నిర్ణయించిన ప్రకారం) 1,95,000 ఉంటుందని ఎక్సయిజ్ స్టేషన్ సీఐ తాతాజీ తెలిపారు. కాగా వేలంలో 3,67,084 ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది ఈ సందర్భంగా సీఐ తెలిపారు.

## జోరుగా కొనసాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు



ఆత్మకూరు, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ గ్రామంలో 276 బూత్ లో జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. బూత్ లో ప్రతి ఇంటింటికి వెళ్లి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణపేట జిల్లా బూత్ కన్వీనర్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి సభ్యత్వాలు చేయించారు. లక్ష్యానికి మించి సభ్యత్వలను నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు హెూటల్ హనుమంత్ రెడ్డి దంతేరుపల్లి సుధాకర్ రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వరరావు, బూత్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మినీ జాతర పనులు ప్రధాన జాతరకు పనికి వచ్చేలా చెయ్యాలి

## రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)




ములుగు జిల్లా, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): వచ్చే సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జరిగే మినీ మేడారం జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మినీ జాతర పనులు మహా జాతరకు ఉపయోగపడేలా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శబరీష్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి రానున్న మినీ మేడారం జాతరపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నప్పటికీ ఆయా పనులు శాశ్వతంగా ఉండకపోవడం వల్ల మరల అవే పనులు చేపట్ట వలసివస్తున్నదని ఇప్పటినుండి చేపట్టే పనులు దీర్ఘకాలంగా ఉండే విధంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం స్పర్స్ పథకాన్ని ప్రవేశపెట్టిన దృశ్య జాతరకు నిధులు వచ్చే అవకాశం ఉందని, జాతరకు విడుదలయ్యే నిధులతో గద్దెల చుట్టూ ఫ్లోరింగ్ చేయడంతో పాటు నిత్యం మంచినీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర సమయంలో కోట్లాదిమంది భక్తులు రావడమే కాకుండా సెలవు దినాల్లో సైతం వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి మేడారం చేరుకుంటున్నారని, వారికి సైతం వసతులు కల్పించాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందని అన్నారు. గతంలో జాతరలో పనిచేసిన అధికారుల సూచనలు సలహాలను జిల్లాలో బాధ్యతలు చేపట్టిన కొత్త అధికారులు తీసుకోవాలని, తాను మంత్రి అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యేగా జాతర అదనపు నిధులు తేవడానికి కృషి చేస్తానని అన్నారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిన పక్షంలో ములుగు జిల్లాలో జిల్లా అధికారులను భక్తులు ఎన్నటికీ మర్చిపోలేరని, ములుగు జిల్లాకు డైనమిక్ కలెక్టర్ రావడం జిల్లా ప్రజల అదృష్టమని హర్షం వ్యక్తం చేశారు. 2024 లో జరిగిన మహా జాతర సందర్భంగా చేపట్టిన పనులకు నిలిచిపోయిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడానికి చర్యలు తీసుకుంటానని, మేడారంలో చేపట్టే పనులు శాశ్వతంగా ఉండే విధంగా అన్ని శాఖల అధికారులు చోరువ చూపాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, సంపత్ రావు ( ఇన్చార్జి ), ఎండోమెంట్ ఈ ఓ రాజేందర్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య,పీఆర్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్, ఆర్ డబ్లు, విద్యుత్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవా కేంద్రాల్లో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవు

- ఎస్డిసీ సర్వర్ సమస్య పరిష్కారం
- మీసేవ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్




మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): జిల్లాలో గత కొన్ని రోజుల నుంచి %ాణజ% సర్వర్ సమస్య వల్ల, మీసేవ సర్వీసెస్ లో సాంకేతిక సమస్యలు వచ్చాయి. రెవెన్యూ కార్యాలయంలో మీసేవ నిర్వాహకులు మరియు దరఖాస్తుదారులు ఇబ్బందులకు గురి అయ్యారని, జూలై 10 నుండి సెప్టెంబర్ 12 మధ్య తేదీలలో వివిధ సర్టిఫికెట్ ల కోసం అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్‌లకు మీసేవ యాక్సెస్‌పై సాంకేతిక సమస్య ప్రభావం చూపిందని దీని వలన పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్‌ల బ్యాక్‌లాగ్ ఏర్పడిందని అట్టి సమస్య పరిష్కరించబడినదని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ని పరిష్కరించడానికి %జుూణ% మీసేవ పెండింగ్‌లో ఉన్న అన్ని అప్లికేషన్‌లను మీ సేవ కేంద్రం ఆపరేటర్స్ లాగిన్‌లకు తిరిగి పంపించటం జరిగిందని మరియు దరఖాస్తుదారులకు సూచనలతో కూడిన సమాచారాన్ని%ామీా% రూపంలో పంపించటం జరిగిందని దరఖాస్తుదారులు ఎక్కడైతే మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నారో అక్కడి మీసేవ కేంద్రానికి వెళ్లి సంబంధిత పత్రాలతో అప్లోడ్ చేయించుకోవాలని మరియు మీ సేవ ఆపరేటర్లు లు తప్పనిసరిగా పత్రాలను మళ్లీ అప్‌లోడ్ చేసి సమర్పించాలని సంబంధిత అధికారులు సమర్పించిన దరఖాస్తులను సమీక్షించి వాటిని ఆమోదిస్తారన్నారు. పునఃసమర్పణకు ఎటువంటి ఛార్జీలు ఉండవని సెప్టెంబర్ 13, 2024 తర్వాత దరఖాస్తులు సాధారణంగా ప్రాసెస్ చేయబడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా మీసేవ అధికారి ప్రశాంత్ మరియు టీ.జి. ఆన్లైన్ ఉమ్మడి జిల్లా డిస్ట్రిక్ మేనేజర్ దుర్గం రాకేష్ తో కలిసి జిల్లాలోని నెల్లికుదురు మరియు తొర్రూరు మండలాల లోని మీసేవ కేంద్రాలలో ఆపరేటర్లు నిర్వహిస్తున్న ధరఖాస్తుల అప్ లోడ్ ప్రక్రియను పరిశీలించారు. అదే విధంగా %జుూణ% మీసేవ నిర్ణయించిన రుసుం కంటే అధిక రుసుం తీసుకోకూడదని హెచ్చరించారు.

# జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేరుతో ఫేక్ మెసేజ్ లు

- ♦ మోసపూరితమైన మెసేజ్ లను నమ్మొద్దు
- ♦ వెంటనే మెసేజ్ బ్లాక్ చేయండి: కలెక్టర్ దివాకర టి. ఎస్






ములుగు జిల్లా, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు. కలెక్టర్ దివాకర టి. ఎస్. మీటింగ్ లో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ o998886747021 ఉజ్బెకిస్తాన్ (Uzbekistan) నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సబైర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మేసేజ్‌లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ దివాకర టి.ఎస్. తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండి. మరియు వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

# ఆర్బీఎస్కే పై వైద్యారోగ్య శాఖ అధికారి అధికారులతో సమీక్ష





మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): బుదవారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమం పై వైద్యారోగ్య శాఖ అధికారి అధికారి డాక్టర్ జి మురలీధర్ సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్స్ స్కీం, ఆర్ బి ఎస్ కే డ్రైవర్స్, మరియు టీ హబ్ వెహికల్ డ్రైవర్స్ తో జిల్లా వైద్యాదికారి మాట్లాడుతూ టీం మెంబెర్స్ అందరు కూడా, జిల్లాలోని స్కూల్స్, అంగన్వాడి సెంటర్స్ లో ఉన్న పిల్లలను,సివియర్ మాల్ న్యూట్రిషన్ పిల్లలను, గుర్తించి న్యూట్రిషన్ రిహాభిలిటేషన్ సెంటర్కి పంపించాలని, అవసరమైన చికిత్సలను అందించాలని, రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించి, కౌన్సిలింగ్ చేపట్టాలని, కోరడం జరిగింది. సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. జి లక్ష్మీనారాయణ డాక్టర్ కుమార్, డిప్యూటీ డెమో కె ప్రసాద్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, డిపిహెచ్ఎంఓఐసి మంగమ్మా, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఓ రుక్మొద్దీన్, ఆర్ బి ఎస్ కే టీం సిబ్బంది అందరూ కూడా పాల్గొనడం జరిగింది.

# బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ



ఆత్మకూర్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండలం గోపన్ పేట గ్రామానికి చెందిన గోవర్ధన్ జులై 23వ తేదీన తేదీన గోపన్ పేట నుండి మోటర్ సైకిల్ పై ఆత్మకూరు కి వస్తుండగా తన యొక్క మొబైల్ ఫోన్ ని పోగొట్టుకోవడం జరిగింది. వెంటనే స్థానిక ఆత్మకూర్ పోలీసుల సహాయంతో సీఈఐఆర్ నూతన పోర్టల్ లో అప్లై చేయగా ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితుని ఫోన్ ని బుధవారం రోజు ఆత్మకూర్ పోలీసులు ట్రస్ట్ చేసి రికవరీ చేసి బాధితునికి ఎస్సై నరేందర్ మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ ని ఎవరైనా దొంగలించినా లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ను https://www.ceir.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ని పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు సి ఈ ఐ ఆర్ నూతన అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# ఎమ్మెల్యే నాయిని ఆధ్వర్యంలో మాల కళ్యాణ పరిచయ వేదిక భవన నిర్మాణానికి శంకుస్థాపన



హనుమకొండ, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ హంటర్ రోడ్డు, న్యూ శాయంపేటలో నందనార్ మాల కళ్యాణ పరిచయ వేదిక భవన నిర్మాణ పనులకు ముఖ్య అతిథులుగా భూమి పూజ చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు KR నాగరాజు లు పాల్గొ న్నారు. ప్రజా ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందు వెళ్తుంది. మాల పరిచయ వేదిక భవన అభివృద్ధికీ ఎమ్మెల్యే నిధుల నుంచి నిధులని కేటాయిస్తామని తెలిపారు. అందరు ఒకే చోట కలుసుకునే ఇలాంటి కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ సహాయ సహకారం ఉంటాయని పేర్కొన్నారు. భవన పరిసర ప్రాంతాల్లో ఉన్న భయనక పరిస్థితిలపై అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాల పెద్దలు, నిర్వాహక కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయస్థానంలో స్వచ్ఛ్ హై సేవా కార్యక్రమం

- పరిసరాల పరిశుభ్రతతో ప్రజా ఆరోగ్యం మెరుగు పడుతుంది
- సేవలల్లో పరిశుభ్రత సేవ అనేది గొప్పది
- క్లీన్ ఇండియా మిషన్ లో అందరూ భాగస్వాములు కావలి
- పిలుపునిచ్చిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు






జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకున్నప్పుడే ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణం లో జరిగిన స్వచ్ఛ్ హై సేవా కార్యక్రమంలో జడ్జి పాల్గొని కోర్టు సిబ్బంది మరియు న్యాయవాదులతో కలిసి పరిసరాలను శుభ్రపరిచినారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ హై కోర్ట్ వారి ఆదేశాల మేరకు కోర్టు ప్రాంగణాల్లో స్వచ్ఛ్ హై సేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిశుభ్రత అనే సేవను అందరూ చేయాలనీ అప్పుడు దేశం మొత్తం శుభ్రంగా తయారవుతుందని అన్నారు. క్లీన్ ఇండియా మిషన్ లో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమం అక్టోబర్ ఒకటి వరకు జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కూనూరి సురేష్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్, లతీఫ్, సంగేమ్ రవీందర్, ఆరేళ్ళ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ రెడ్డి



నేరేడుచర్ల, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ ఉత్తర్వులనుసరించి నేరేడుచర్ల మండల విద్యాధికారిగా పుట్లూరు సత్యనారాయణ రెడ్డి పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి చే ఘనంగా సన్మానించనైనది. పుట్లూరు సత్యనారాయణ రెడ్డి ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దిర్శించర్ల ప్రధానోపాధ్యాయులుగా,మండల నోడల అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వీటితో పాటు నేడు మండల విద్యాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు,పెంచికల్ దిన్నె ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస్, మేడారం ప్రధానో పరశురాములు, దాచారం ప్రధానోపాధ్యాయులు బాలు,ఎంపీపీఎస్ దిర్శించర్ల ప్రధానోపాధ్యాయులు మామిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, పీఆర్టీయూ టీయస్ పాలకవీడు మండల మాజీ అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి, చింతకుంట్ల ఉపాధ్యాయులు యం.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల గుడిసెలను తొలగించడం బాధాకరం

## గుడిసెలు వేసుకున్న జర్నలిస్టులకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

## బారాస మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి డిమాండ్



వెంకటాపూర్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల గుడిసెలను రెవెన్యూ అధికారులు తొలగించడం బాధాకరమని ఈ ఘటన సరి అయినది కాదని వెంకటాపూర్ మండలం బారాస పార్టీ పక్షాన ఖండిస్తున్నామని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో రమణారెడ్డి మాట్లాడుతూ వెంకటాపూర్ మండలం జర్నలిస్టులు మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రభుత్వ భూమిలో గత పది నెలల క్రితం గుడిసెలు వేసుకున్నారు. ఇదే అంశంపై మంత్రి సీతక్కతో సహా కలెక్టర్ ఎమ్మార్వోకి వినతిపత్రం అందించడం జరిగింది. జర్నలిస్టులో వినతికి స్పందించిన మంత్రి సీతక్క పలుమార్లు కలెక్టర్ కి తీసుకెళ్లినప్పటికీ మంగళవారం వెంకటాపూర్ రెవెన్యూ అధికారులు పాలంపేటకు చేరుకొని జర్నలిస్టు వేసుకున్న గుడిసెలను తొలగించడం బాధాకరమైన ఇప్పటికైనా మంత్రి సీతక్క స్పందించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి జర్నలిస్టులోకి తక్షణమే పట్టాలు ఇప్పించాలని లేనిపక్షంలో జర్నలిస్టుల పక్షాన పోరాడుతామని అన్నారు.

# యూనివర్సిటీల కబ్జా భూముల వ్యతిరేకంగా పోరాడుదాం

### డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్



హన్మకొండ కేయు, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ వద్ద డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల భూములను అన్ని రంగాలకు సంబంధించినటువంటి కబ్జా కోరులు భూములను కబ్జా చేయడం జరిగిందన్నారు .ఈ భూముల కబ్జాల వలన పేద మధ్య తరగతి విద్యార్థులు భవిష్యత్తు తరాలు విద్యకు దూరం కావడం జరుగుతుంది కావున, ప్రస్తుతం పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా యూనివర్సిటీ భూములలో నూతన కోర్సుల కోసము మరియు హాస్టల్ వసతులు నిర్మాణ కోసము భూమి అవసరం ఉ ంటుంది కాబట్టి ఎవరైతే ప్రభుత్వ యూనివర్సిటీల భూములను కబ్జాలు చేస్తున్న వారిలో యూనివర్సిటీ అధికారులు కూడా ఉండడం గమనార్హం అని, అదేవిధంగా స్థానిక రెవెన్యూ, యూనివర్సిటీ అధికారులు చోరువ తీసుకుని యూనివర్సిటీలు ఏర్పాటు సమయంలో వాటికీ కేటాయించిన భూమి ఎంత ఉన్నదో ఇప్పుడు కూడా అంతే భూమిని కబ్జాకారుల నుండి స్వాధీనం చేసుకొని యూనివర్సిటీకి అప్పగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ డిఎస్ఎ రాష్ట్ర కో కన్వీనర్ మున్నా గణేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీకి 650 ఎకరాల పైచిలుకు భూమి ఉంటే ప్రస్తుతం దాదాపు 400 ఎకరాలకు మాత్రమే ఉందని, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ద్వారా యూనివర్సిటీ భూములకు సంబంధించి ఏర్పాటు చేసిన హద్దుల వరకు ఆ భూమి కాకతీయ యూనివర్సిటీకి చెందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించాలన్నారు. అలాగే యూనివర్సిటీ భూమిలో గతంలో ఏర్పాటు చేసిన సిఆర్పిఎఫ్ బెటలియాన్ ను ప్రస్తుతం మణిపూర్ కు తరలించడం వలన ఆ బెటలియాన్ స్థలంతో పాటు భవనాలను యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల అవసరల కోసం వినియోగించాలని, అలాగే పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న శుభం ఫంక్షన్ హాల్ భూమిని కూడ యూనివర్సిటీకి అప్పగించేలా ప్రభుత్వ అధికారులు చోరువ తీసుకువాలని లేని పక్షంలో డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం అని వారన్నారు ఈ కార్యక్రమంలో డిఎస్ఏ రాష్ట్ర నాయకులు ఉప్పుల శివ, మహేష్, సాయిరాం, రవి, శివలతో పాటు అశోక్, చరణ్, అరుణ్,ఉమేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ గా ఎల్వి రమణ ముదిరాజ్

### ♦ బీజేపీ కార్యాలయంలో ఘనంగా దీన్ దయాళ్ జయంతి
### ♦ పుష్పాంజలి ఘటించిన వర్షిత్ రెడ్డి



నల్లగొండ జిల్లా, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): నల్లగొండ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో దీన్ దయాళ్ జయంతి సందర్భంగా ఈ రోజు ఘనంగా వారి విగ్రహానికి పుష్పాలతో నివాళులర్పించి వారు చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ నల్లగొండ జిల్లా ఎన్నికల ఇన్చార్జిగా ఎల్వి రమణ ముదిరాజ్ నియామకమైనట్లుగా తెలియజేశారు, నల్లగొండ జిల్లా బీజేపీ పార్టీ తరఫున టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. నల్లగొండ జిల్లాఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిగా ఎంపికైన ఎల్వి రమణ ముదిరాజ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డికి ధన్యవాదములని ఈనెల 30 తారీఖున టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడనుందని జిల్లావ్యాప్తంగా బీజేపీ పార్టీ నాయకులను శ్రేణులను సమన్వయం చేసి ఓటర్స్ అందరినీ కలిసి వారి మద్దతుతో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పని చేస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు చింతా ముత్యాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న,నల్లగొండ అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, జిల్లా కోశాధికారి మోహన్ రెడ్డి, నల్లగొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్, టంగుటూరి శ్యామ్, గడ్డం మహేష్, గుడిసె కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలి

### - దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్
### - కాళేశ్వరం-మంథని- రామగిరి సర్క్యూట్ అభివృద్ధి చర్యలు
### - గౌతమేశ్వర ఆలయం వద్ద 2027 పుష్కరాల నిర్వహణకు చర్యలు
### - సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కళా భారతి నిర్మాణానికి స్థలం గుర్తింపు
### - దేవాలయాలు, పర్యాటక అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ



మంథని: మంథని ప్రాంతంలోనే దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మంథనిలోని మహా లక్ష్మి దేవాలయంలో దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హన్మంత రావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌతమేశ్వర దేవాలయాన్ని పురావస్తు శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం పురపాలక కార్యాలయంలో దేవాలయాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ.. కాళేశ్వరం దేవాలయం,మంథని పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలను సందర్శించామని అన్నారు. కాళేశ్వరం - మంథని-రామగిరి సర్క్యూట్ ను అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాళేశ్వరం దేవాలయం లోపల,పరిసరాలో అభివృద్ధి పనులు చేపట్టే భక్తులకు అవసరమైన వసతులు ఏ రకంగా కల్పించాలనే అంశం పై కాళేశ్వరంలో చర్చించామని అన్నారు. గోదావరి నది ఏ రకంగా శుభ్రం చేయాలి,పుణ్య స్నానాలు చేసేందుకు అవసరమైన షవర్, మహిళలకు స్నానాల గదుల ఏర్పాటు మొదలగు అంశాలను చర్చించామని అన్నారు. మంథనిలోని మంత్రపూట క్షేత్రంలో బౌద్ధ కాలం జన కాలం నాటి విగ్రహాలు దొరికాయని,ఇక్కడ దేవాలయాలను సందర్శించి పెద్దలు, అర్చకులు అధికారులతో చర్చించి అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. మంథనిలోని దేవాలయాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు,వచ్చే భక్తులకు కావాల్సిన సదుపాయాల కల్పన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి రూపొందించే ప్రణాళికల్లో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు.2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని,దానికి సంబంధించి ఘాట్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.గౌతమేశ్వర ఆలయం వద్ద పుష్కారాల సమయంలో పార్కింగ్ ఎక్కడ చేయాలో పరిశీలించాలని అన్నారు.మంథనిలో ఉన్న దేవాలయానికి ఒక గుడి నుంచి మరో గుడికి హెరిటేజ్ వాకింగ్ చేసే దిశగా ప్రణాళిక చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయాలకు సంబంధించి కామన్ పార్కింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని అన్నారు.సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా కళాభారతి లాంటి భవనం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయాలని అన్నారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని పట్టణంలో 6 దేవాలయాలు2 కిమి రెడియస్ లో ఉన్నాయని అన్నారు.సిలేశ్వర సిద్దేశ్వర దేవాలయం పురావస్తు శాఖ పరిధిలో ఉంటుందని అన్నారు. గౌతమేశ్వర ఆలయం వద్ద స్నానాల ఘాట్, షవర్లు, స్నానపు గదులు ఏర్పాటు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, స్కంద పురాణం క్రింద గౌతమేశ్వర ఆలయ పురాణం తెలుసుకొని దీనికి సంబంధించి లైట్ షో, వాటర్ షో ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మహాలక్ష్మి ఆలయం వద్ద ఉన్న మహాలక్ష్మి చెరువు ఆక్రమణలు తొలగించి పునరుద్ధరిస్తామని, చెరువులో డ్రైనేజీ వాటర్ కలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యాటకశాఖ పరిధిలో రామగిరి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్,తహసిల్దార్, పురావస్తు శాఖ అధికారులు, దేవాదాయశాఖ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినీ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



మహబూబాబాద్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పటల్ లోని మెడికల్ వార్డు, డయాలసిస్ సెంటర్, గైనిక్ వరల్డ్, క్యాన్సర్ బ్లాక్, డిఈఐసి, డిస్టిక్ ఎర్లీఇంటర్ వెన్షన్ సెంటర్, శిశు సంజీవని ప్రత్యేక నవజాతి, శిశు చికిత్స వార్డ్, ఐసీయూ లలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతూ అందుతున్న సేవల గురించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతి వార్డులో మందులు, కావలసిన వైద్య పరికరాలు, అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.

వర్షాకాలం సీజన్లో, సీజనల్ వ్యాధులు ఎక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున జిల్లా ఆసుపత్రికి ప్రజలు అధికంగా రావచ్చని అందుకు డాక్టర్లు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. వైద్య పరీక్షలు వెంటనే నిర్వహించి, మందుల పంపిణీ చేయాలని, హాస్పిటల్ కి వచ్చే వారికి మర్యాదపూర్వకంగా వైద్య సేవలు అందించాలన్నారు. మెడికల్ ల్యాబ్, ఫార్మసీ, ఇన్, అవుట్, పేషెంట్ రిజిస్టర్ను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట డిప్యూటీ సూపరింటెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

# పెండింగ్ పనులు పూర్తి చేస్తాం



దేవరకద్ర, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని శంకర్ సముద్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యటించిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టూరిజం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మరియు ఇరిగేషన్ అధికారులు ఈ సందర్భంగా శంకర్ సముద్రం సంబంధించి డీపీఆర్ ను అధికారులు, స్థానిక ఎమ్మెల్యే జీఎంఆర్ మంత్రులకు వివరించారు.అనంతరం ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శంకర సముద్రం ప్రాజెక్టు పెండింగ్ పనులతో పాటు కానాయపల్లి పునరావాస పనులు, వేల ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాల మరమ్మతు లుకు సంబంధించి వారంలోగా ప్రతిపాదనలు తీసుకువస్తే ఆర్ఆర్ సమస్యను పరిష్కరించి యుద్ధ ప్రాతిపదికన శంకరసముద్రం పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### – లేదంటే సమ్మె తప్పదు :హాస్టల్ వర్కర్ల ధర్నాలో సీఐటీయూ నేతలు



హైదరాబాద్: గిరిజన సంక్షేమ శాఖ పోస్టుమెట్రిక్ పీఎంహెచ్ హాస్టల్ వర్కర్ల 20 నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ డైలీవేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్లోని ప్రజాభవన్ ముందు పీఎంహెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్, డైలీవెజ్ వర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర నోడల్ ఆఫీసర్ దివ్య, గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలో డైలీవేజ్ వర్కర్లకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 నెలలుగా గిరిజన కార్మికులు చేసిన కష్టానికి వేతనాలు ఇవ్వకపోతే ఎలా బతుకుతారని ప్రశ్నించారు.తరత మంత్రులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జూలై రెండున ప్రజాభవన్‌లో ధర్నా చేయటంతో చెక్కులను ఆర్థిక శాఖకు పంపించారనీ, రాష్ట్రవ్యాప్తంగా వర్కర్లకు రావాల్సిన రూ. 12 కోట్ల చెక్కులు ఆర్థిక శాఖ పరిధిలో పెండిరగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. వాటిని వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతినెలా 1న లక్షల రూపాయల జీతాలు తీసుకుంటున్నారనీ, గిరిజన కార్మికులకు ఇచ్చే రూ. పదివేల జీతం కూడా సక్రమంగా ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. ఆసిఫాబాద్ జిల్లాలో 36 మంది కార్మికులకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించవలసి ఉండగా అందుకు విరుద్ధంగా రూ. 10వేలు మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు. దీంతో ప్రతి కార్మికుడు రూ. 8 వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు వేతనాలు పెరిగేలా జిల్లా కలెక్టర్ గెజిటను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# 130 కిలోమీటర్లకుపై గాలులు.. మేఘ విస్ఫోటనమే కారణం

### – తాడ్వాయి పర్యావరణ విపత్తుపై వర్క్‌షాపులో శాస్త్రవేత్తలు, నిపుణులు




హైదరాబాద్: ములుగు జిల్లా ఏటూరు నాగారం వన్యప్రాణుల అభయారణ్యం తాడ్వాయి అటవీ ప్రాంతంలో 130 కిలోమీటర్లకుపైగా గాలులు వీయడం, మేఘ విస్ఫోటనం వల్ల కుండపోత వర్షం కురవడంతో పర్యావరణ విపత్తు నెలకొందని పలువురు శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. తాడ్వాయి అటవీప్రాంతంలో జరిగిన పర్యావరణ విపత్తుపై మంగళవారం హైదరాబాద్‌లోని అరణ్యభవన్‌లో పీసీసీఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం.డోబ్రియల్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించారు. అందులో అటవీ శాఖ ఉన్నతాధికారులు, రిటైర్డ్ అధికారులు, ఎన్ఆర్ఎస్‌సీ, ఎన్ఏఆర్ఎల్, ఎన్‌జీఆర్ఐ, ఐఎండీ శాస్త్రవేత్తలు, ఎన్ఐటీ వరంగల్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు పాల్గొని శాస్త్రీయ ఆధారాల గురించి చర్చించారు. ములుగు డీఎఫ్ఓ రాహుల్ కిషన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అక్కడ జరిగిన నష్టాన్ని కూలంకషంగా వివరించారు. విపత్తు జరిగిన రోజు అక్కడ విపరీతమైన గాలులు, భారీ వర్షం ఒకే చోట కురవడం వలన కేవలం ఆ ప్రాంతంలోనే ఎక్కువ నష్టం జరిగిందన్నారు. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో రెండు ప్రాంతాల్లో ఒకేసారి వాయుగుండం సంభవించడం వల్ల ఇక్కడ గంటకు 130-140 కిలోమీటర్ల వేగంతో గాలి వీచిందని వాతావరణ నిపుణులు తెలిపారు.. గాలి వీచే దిశ ఈ ప్రాంతంలోనే బలంగా ఉండడం వల్ల ఈ విపత్తు జరిగి ఉండవచ్చు అని వివరించారు. దాంతో పాటుగా బలమైన మేఘాలు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతమై విస్ఫోటనం చెందటంతో అత్యంత భారీ వర్షం కురిసిందనీ, దీనివల్లనే అక్కడ విపత్తు నెలకొందని వాతావరణ నిపుణులు తెలిపారు. ఆ ప్రాంత నేలలో చెట్లు త్వరగా ఎదగటం, చెట్ల వేర్లు లోతుగా కాకుండా అడ్డంగా విస్తరించడం కూడా చెట్లు త్వరగా పడిపోవడానికి కారణం కావచ్చని అభిప్రాయపడ్డారు. ప్రభావిత ప్రాంతం దాదాపు 332 హెక్టార్లుగా ఉందనీ, దాదాపు 50వేల చెట్లు నేలకొరిగాయని తెలిపారు. పీసీసీఎఫ్ డోబ్రియల్ మాట్లాడుతూ.. సంఘటన జరిగిన ప్రదేశాన్ని స్థానిక ప్రజల నుంచి పశువుల నుంచి, నిప్పు నుంచి పూర్తిగా సంరక్షించాలనీ, తద్వారా ఆ ప్రాంతంలో పెరిగే వృక్ష జాతులను సంరక్షించడం సాధ్యమవుతుందని తెలిపారు. విపత్తు జరిగిన ప్రాంతంలో ఉండే వన్యప్రాణుల సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అధికారులను ఆదేశించారు. చెట్లు నేలకొరిగిన ప్రాంతంలో కలుపు మొక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఎస్‌సీ నుంచి ఎమ్‌వీ రమణ, ఎన్ఏఆర్ఎల్ నుంచి డాక్టర్ అమిత్ పి.కేసర్కర్, ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు డాక్టర్ తన్వి ఆరోరా, షకీల్ అహ్మద్, పీసీసీఎఫ్ (చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్) ఈలు సింగ్ మేరు, పీసీసీఎఫ్(కంపా) సువర్ణ, పీసీసీఎఫ్( అడ్మిన్) సునీతా భగవత్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న, తదితరులు పాల్గొన్నారు.

# 27న యోగా టీచర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఉమ్మడి జిల్లాలోని వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్,ములుగు, భూపాలపల్లి జిల్లాల్లోని ఆయుష్ ఆరోగ్య కేంద్రాల్లో యోగా శిక్షకుల నియామకం చేపడుతున్నట్లు ప్రాంతీయ ఆయుష్ శాఖ ఆర్ డీడీ ప్రమీలా దేవి, ఆయుష్ జిల్లా ఇన్చార్జి డా.తనుజారాణి తెలిపారు. యోగా టీచర్ల నియామ కానికి ఈ నెల 27న వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో ఉదయం 10 గంటలకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు ఆయుష్శాఖ ఆర్డీడీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# కరీంనగర్ మ్యూజియంలో ఆదిమానవుల ఆయుధాలు

కరీంనగర్: సామాన్యంగా పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు చరిత్ర కట్టడాలు దేశ కళా సంపద ఆదిమానవుల కాలంలో ఎలా ఉండేవారు, రాజుల కాలంలో ఇలాంటి నాణేలు ఉండేవి, బ్రిటిష్ కాలంలో ఎలాంటి నాణాలు ఉండేది, రాజులు యుద్ధ సమయంలో ఇలాంటి ఆయుధాలు వాడారు, ఆహార పదార్థాలు ఎలా ఉండేవి, భారతదేశ వివిధ ప్రాంతాల్లో ఉండే విలువైన కల సంపదలను అవగాహన కల్పించేందుకు విద్యార్థులను ఎక్స్కర్షన్ పేరుతో విహారయాత్రలకు తీసుకువెళ్లి వివిధ ప్రాంతాల్లో ఉండే మ్యూజియంలను సందర్శించి అవగాహన కల్పించేవారు. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికత పరిజ్ఞానం పెరిగే కొద్దీ నేటి యువత సోషల్ మీడియాకు బానిసలు అవుతూ ఈ కళా సంపద, ఒకప్పటి సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేని సమయంలోనే పురాతనమైన అద్భుత కట్టడాలు వాటి విలువలను తెలుసుకోవడం మానేశారు. మనదేశంలో కళాకారుల యొక్క కళ, దేశ సంపద, చరిత్రకారుల చరిత్ర, పురాతనమైన కట్టడాలు, ఆదిమానవులు ఆనాటి కాలంలో వాడిన ఆయుధాలు, చరిత్ర చెదిరిపోకుండా ఉండేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పురావస్తు శాఖ వారు మ్యూజియం లు ఏర్పాటు చేశారు. నేటికీ ఎన్నో లక్షల సంవత్సరాల కాలం నాటి ఆదిమానవులు వాడినటువంటి ఆయుధాలు పురాతనమైన నానాలు, వేల ఏళ్ల చరిత్ర కలిగిన శిల్పకళ, రాజులు కాలం నాటి ఆయుధాలు పురవస్తు శాఖ వారు భద్రపరిచి వాటిని కాపాడుకుంటూ వస్తున్నారుఅయితే నేటికీ దేశంలో ఏదో ఒకచోట ఏదో ఒక రకమైన చరిత్ర కట్టడాలు పురాతనమైన నాణ్యాలు పురావస్తు శాఖ తవ్వకాల్లో బయటకు వస్తూనే ఉన్నాయి... కానీ... ఎంతో విలువైన ఈ సంపదలను వీక్షించేందుకు అయితే కొన్ని ప్రాంతాల్లో యువత ముందుకు రావడం లేదు. అలాంటి ప్రాంతంలో ఒకటి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మ్యూజియం అని చెప్పవచ్చు. కరీంనగర్ కేంద్రంలో పురవస్తు శాఖ వారు ఏర్పాటుచేసిన మ్యూజియం 1969లో స్థాపించారు. జాతిపిత మహాత్మా గాంధీ 100వ పుట్టినరోజు పురస్కరించుకొని గాంధీ సెంటినరీ మ్యూజియం పేరుతో మ్యూజియంను ఏర్పాటు చేసినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. కరీంనగర్ కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉండే ఈ మ్యూజియంలో ఆదిమానవుల కాలం నాటి సుమారు నాలుగు లక్షల సంవత్సరాల క్రితం ఆదిమానవులు వాడినటువంటి ఆయుధాలు ఈ మ్యూజియంలో ప్రదర్శించబడ్డాయి. రాజుల కాలంలో యుద్ధం సమయంలో వాడే ఆయుధాలు బ్రిటిష్ కాలంలాటి రాగి నాణాలు, గాజు నాణేలు ఇక్కడ భద్రపరిచారు. లక్ష సంవత్సరాల నాటి చాప అచ్చు, పూర్వకాలంలో వందల ఏళ్ల క్రితం నాటి రాతి శిల్పాలు ఇక్కడ నెలకొన్నాయి. రాజుల కాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు వారు ఆహారం తినేందుకు ఎంతో ఖరీదైన లోహంతో తయారు చేయించిన పాత్రలు నీరు తాగేందుకు పాత్రలు ఇతర దేశాల నుంచి తెప్పించినవి కూడా కరీంనగర్ మ్యూజియంలో భద్రపరిచి ప్రదర్శించి ఉన్నాయి. కానీ ఎన్ని విలువైన దేశ సంపద ను వీక్షించడానికి ఎవరు రాకపోవడం చాలా బాధాకరమైన విషయం. అయితే ఇప్పటికైనా మన దేశ కళా సంపద దేశ కళాకారుల యొక్క నైపుణ్యం పురాతన కట్టడాలు ఆదిమానవుల వాడినటువంటి ఆయుధాలు రాజులు బ్రిటిష్ పరిపాలనలో వాడిన యుద్ధ ఆయుధాలు వీక్షించడానికి నేటి యువత ఆసక్తి చూపుతారని మనము ఆశిద్దాం...

# శ్రద్ధ వాకర్ తరహాలోనే మహా లక్ష్మీ హత్య

బెంగళూరు: ఢిల్లీలో శ్రద్ధా వాకర్ తరహాలో బెంగళూరులో మహాలక్ష్మి అనే మహిళ దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది.. బెంగళూరు నగరంలోని వయాలికావల్‌లో నివసిస్తున్న 29ఏళ్ల మహిళను దారుణంగా హత్య చేసి 30కి పైగా ముక్కలు చేసి ఫ్రీజర్‌లో దాచారు.. ఆ తర్వాత ఆమె ఫోన్ స్విచ్చాఫ్ కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. శరీరం ముక్కలుగా నరికి రిఫ్రిజిరేటర్‌లో ఉంచారని.. కుళ్లిపోయిన స్థితిలో శరీర భాగాలు లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఆమెను హత్యచేసి.. 30 ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో దాచిపెట్టిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఆమెను హత్యచేసిన వ్యక్తి ఎవరో గుర్తించారు. అతడ్ని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. బెంగళూరు నగర కమిషనర్ దయానంద్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాన నిందితుడ్ని గుర్తించామని చెప్పారు. అతడిది వేరే రాష్ట్రమని అన్న ఆయన.. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తు?నట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తులో ఉండగా ఇంతకంటే వివరాలను వెల్లడించలేమని ఆయన అన్నారు. హతురాలు మహాలక్ష్మీ.. మల్లేశ్వరంలోని ఓ మాల్‌లో పనిచేస్తూ.. భర్తకు దూరంగా ఉంటోంది. అయితే, ఒక వ్యక్తి రోజూ వచ్చి ఆమెను తీసుకెళ్లి.. మళ్లీ దింపుతాడని స్థానికులు ద్వారా పోలీసులకు తెలిసింది. దీంతో అతడే ఈ హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని గుర్తించడానికి 4–5 రోజుల ముందు హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫ్రిజ్‌లో మహాలక్ష్మి ఛిద్రమైన అవశేషాలు చూసి కుటుంబసభ్యులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. అయితే, నిందితుడితో పాటు బాధితురాలిది వేరే రాష్ట్రమని, కర్ణాటకలో ఉంటున్నారని పోలీస్ కమిషనర్ చెప్పారు. కాగా, ఈ కేసుపై కర్ణాటక హోమ్ మంత్రి జి పరమేశ్వర మాట్లాడుతూ.. పోలీసులు ప్రధాన నిందితుడ్ని గుర్తించారని, అతడి సొంత రాష్ట్రం పశ్చిమ బెంగాల్ అని అన్నారు. అలాగే, పూర్తి వివరాలను దర్యాప్తు తర్వాత వెల్లడిస్తామని ఆయన చెప్పారు. అలాగే, నగరంలో మహిళ భద్రత గురించి తీసుకుంటున్న చర్యల గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. ఈ విషయంలో మేము చర్యలు తీసుకుంటున్నామని, దీనిపై మేము అప్రమత్తంగా ఉన్నామని మంత్రి పేర్కొన్నారు. కాగా, ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు మరింత వేగవంతంగా జరుగుతోంది. అయితే.. మహాలక్ష్మి హత్య కేసులో ప్రధాన నిందితుడిని గుర్తించినట్లు బెంగళూరు పోలీసు కమిషనర్ బి దయానంద సోమవార తెలిపారు. ఈ కేసులో అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని, ప్రధాన నిందితుడిని గుర్తించామని, అతడిని అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడిన కమిషనర్ దయానంద పలు కీలక విషయాలను వెల్లడించారు. నిందితుడు బయటి రాష్ట్రంలో ఉన్నాడని.. తాము చెప్పే విషయాలు నిందితులకు సహాయపడే అవకాశం ఉన్నందున ప్రస్తుతానికి మరింత సమాచారం ఇవ్వలేమని తెలిపారు. అంతకుముందు రోజు కర్ణాటక హోం మంత్రి జి పరమేశ్వర మాట్లాడుతూ.. మహిళ మృతికి సంబంధించి పోలీసులు చాలా సమాచారాన్ని సేకరించారన్నారు. హత్య వెనుక పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యక్తి ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారని, అయితే అతని పాత్రను నిర్ధారించడానికి మరిన్ని ఆధారాలు అవసరమని మంత్రి అన్నారు. మహాలక్ష్మి అనే మహిళ గత ఐదు నెలలుగా బెంగుళూరులోని వయాలికావల్‌లోని వినాయక నగర్‌లో ఒంటరిగా నివాసముంటోంది.. తన భర్త హుకుమ్ సింగ్ నేలమంగళలో నివసిస్తున్నాడు. వ్యక్తిగత కారణాలతో ఒంటరిగా నివసిస్తోంది.. సెప్టెంబరు 21న ఆమె నివసిస్తున్న ఇంటి ఫ్రిజ్‌లో ఆమె శరీర భాగాలను కుళ్లిపోయిన స్థితిలో గుర్తించారు. దుర్వాసన రాకుండా రసాయనాలు చల్లి ఇంటికి తాళం వేసి పరారైనట్లు తెలిపారు. అయితే బాధితురాలి ఫోన్ సెప్టెంబర్ 2న అయిందని, అదే రోజు హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు.

# రోడెక్కిన విలీన గ్రామాల ప్రజలు

కరీంనగర్: గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేసే ప్రతిపాదనను విరమించుకోవాలని, లేకుంటే కలెక్టరేట్ ను మంత్రి ఇంటిని ముట్టడిస్తామని గ్రామాల ప్రజలు హెచ్చరించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను గ్రేటర్ కరీంనగర్ గా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. కరీంనగర్ కు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు మరో ఆరు గ్రామ పంచాయితీలను కార్పొరేషన్ లో కలిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. అందుకు సంబంధించిన సిఫార్సు లేఖ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో కొత్తపల్లి మున్సిపాలిటీ తో పాటు బొమ్మకల్ దుర్శేడ్, గోపాల్ పూర్, చింతకుంట, మల్కాపూర్, లక్ష్మీపూర్ విలీన గ్రామాల ప్రజలు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. కార్పొరేషన్ లో విలీనం చేసే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ చింతకుంట, దుర్శేడ్, గోపాల్ పూర్ గ్రామస్థులు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి పోరుబాట పట్టారు. దుర్శేడ్ వద్ద రాజీవ్ రహదారిపై రెండు గ్రామాల ప్రజలు ధర్నా రాస్తారోకో దిగి మంత్రి పొన్నం ప్రభాకర్ తీరును నిరసించారు. కార్పోరేషన్ వద్దు.. గ్రామ పంచాయితీలే ముద్దు అంటూ ప్ల కార్డ్స్ ప్రదర్శించారు. నగర సమీపంలోని గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేస్తే జాతీయ ఉపాధి హామీ కింద పొందే ఉపాధిని కోల్పోతామని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాల్లో ఉపాధి హామీ పథకం అమలు కావడం లేదని ఇదివరకు నగరంలో విలీనం చేసిన గ్రామాలు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని ఇలాంటి పరిస్థితుల్లో పచ్చని పంట పొలాలతో కళకళలాడే గ్రామాలను కార్పొరేషన్ లో కలుపొద్దని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ లో గ్రామాలను విలీనం చేస్తే కార్పొరేట్ కల్చర్ వచ్చి పచ్చని పంటపొలాలు రియల్ ఎస్టేట్ వెంచర్ గా మారి వ్యవసాయం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదివరకు కార్పొరేషన్ లో విలీనం చేసిన రాంపూర్, రాంనగర్, పద్మనగర్ ఇప్పటికి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పన్నులు పెరిగి సౌకర్యాలు కానరాక అభివృద్ధి నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని అందుకే కార్పొరేషన్ లో కలుపొద్దని కోరుతున్నామని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి పోటీ చేసి పొన్నం ప్రభాకర్ ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత కరీంనగర్ ను వీడి హుస్నాబాద్ కు మకాం మార్చి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి నుంచి ఎమ్మెల్యే గా గెలిచి రాష్ట్ర మంత్రి అయ్యారుగతంలో కరీంనగర్ లో తన ఓటమికి కొత్తపల్లితో పాటు నగర సమీపంలోని గ్రామాలే కారణమనే కోపంతో మంత్రి పొన్నం ప్రభాకర్ కక్ష సాధింపులో భాగంగానే కొత్తపల్లి మునిసిపాలిటీ తో పాటు ఆరు గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో విలీనం చేసేందుకు యత్నిస్తున్నాడని రాజకీయ పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. మంత్రి పొన్నం తన ఆలోచనను విరమించుకుని కార్పొరేషన్ లో గ్రామాలను విలీనం చేసే ప్రక్రియను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ లో గ్రామాల విలీన ప్రక్రియను ఆపకుంటే మంత్రి పొన్నం ఇంటిని కలెక్టరేట్ ను ముట్టడిస్తామని దుర్శేడ్, గోపాల్ పూర్ గ్రామాల జేఏసీ ప్రతినిధులు హెచ్చరించారు. రెండు గ్రామాల ప్రజలు జేఏసీగా ఏర్పడి రోడ్డెక్కి ఆందోళన దిగి మంత్రికి అధికార యంత్రాంగానికి అల్టిమేటం ఇచ్చారు. గ్రామాల్లో ఉపాధిని, వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసే ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు. విలీనం పై ప్రభుత్వం పునరాలోచన చేయకుంటే జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి కలెక్టరేట్ తోపాటు మంత్రి ఇంటిని ముట్టడిస్తామని జేఏసీ ప్రతినిధులు మంద రాయమల్లు, సంపత్ రావు, మల్లారెడ్డి, శ్రీనివాస్ హెచ్చరించారు.

# కాళేశ్వరం బహిరంగ విచారణ...

కరీంనగర్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలు– డిజైన్ లోపాలు .. అవినీతి ఆరోపణలపై నిజాల నిగ్గు తేలే టైమ్ వచ్చేసిందా? జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఆధ్వర్యంలో ఎంక్వయరీ పీక్స్‌కు చేరింది. ఇప్పటికే కీలక డేటా సేకరించిన కమిషన్.. బహిరంగ విచారణ చేస్తోంది. తప్పుడు సమాచారం ఇచ్చే అధికారులపై చర్యలు తప్పవని స్ట్రాంగ్‌మెసేజ్ పాస్ చేసింది కమిషన్. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణ లోపాలు.. ఆర్థిక అవకతకలపై విచారణ మరింత వేగవంతమైంది. ఈరోజు నుంచి ఐదురోజుల పాటు కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ జరపనుంది. కాళేశ్వరం ప్రాజెక్టుల్లో డిజైన్ లోపాలు.. బిల్లుల చెల్లింపుల అక్రమాలు జరిగియానే ఆరోపణలపై శనివారం కల్లా కన్‌క్లూజన్‌కు వచ్చే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుల మాటున అవినీతి ఎత్తిపోతలు ఆరోపణలు, అభియోగాలపై నిజానిజాలు తెరపైకి వచ్చే టైమ్ వచ్చేసింది. జస్టిస్ చందరఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ ఆధ్వర్యంలో విచారణ స్పీడందుకుంది ఇప్పటికే మాజీ ఈఎన్సీ సహా ఏడుగురు సీఈ స్థాయి ఇంజినీర్లను ఆరా తీసింది. ప్రాజెక్టుల డిజైన్ వంటి టెక్నికల అంశాలపై కూడా సమాచారం సేకరించింది . ఆర్థిక అవతకవలపై దృష్టిసారించిన కమిషన్? పనులు పూర్తవ్వకుండానే బిల్లులు ఎలా చెల్లించారంటూ అధికారులను ప్రశ్నించింది. ఒత్తిళ్లపై కూడా పిన్ పాయింట్‌గా ఫోకస్ పెట్టింది.. ఇక ఇవ్వాల్టి నుంచి . ఇంజనీర్లు,అకౌంట్స్ అధికారులను బహిరంగంగా ప్రశ్నించనుంది కమిషన్. ఐదు రోజులు కొనసాగనున్న ఈ విచారణలో ఇంజినీర్లు, అకౌంట్స్ అధికారులపై ప్రశ్నలు సంధించ నుంది కమిషన్. ముందుగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు సంబంధించి 40 మంది ఇంజనీర్లు విచారణకు హాజరవుతారు. బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్లేస్‌మెంట్ రిజిస్టర్, ఎంబుక్‌లను కూడా తీసుకురావాలని ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేసింది కమిషన్. ఈ వారంలోనే ఇఔఅలను విచారణకు పిలవనుంది కమిషన్. ఇక తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ కు ఆదేశాలు జారీ అయ్యాయి. అలాగే కాగ్ అధికారుల నుంచి కూడా సమగ్రంగా వివరాలు సేకరించనుంది కమిషన్. కాళేశ్వరం ప్రాజెక్టులకు సంబంధించి అన్ని నివేదకలను ఇవ్వాలని ఇప్పటికే ఇరిగేషన్ శాఖను ఆదేశించింది కమిషన్. తప్పుడు సమాచారం ఇచ్చే అధికారులపై చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ అల్రెడీ స్పష్టం చేసింది. తప్పుడు సమాచారం ఇచ్చినా.. నిజాలను దాచి పెట్టాలని ప్రయత్నించినా అలాంటి వారిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసులు పెట్టడం సహా భవిష్యత్‌లో వారికి ఎలాంటి పదోన్నతులు ఇవ్వొద్దని ప్రభుత్వానికి సిఫార్సు చేసే అవకాశం వుంది. కాళేశ్వరం కమిషన్ విచారణలో దాదాపు తుది దశకు చేరుకుంది. శనివారం కల్లా పూర్తి స్థాయి నివేదకను సమర్పిస్తుందా? ఇప్పటి వరకు జరిగిన విచారణలో ఎలాంటి అంశాలను గుర్తించారు. డిజైన్ల లోపం.. బిల్లుల చెల్లింపుల అక్రమాలపై జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఎలాంటి రిపోర్ట్ ఇవ్వనుందనేది ఆసక్తికరంగా మారింది.

# ముందు నుయ్యి... వెనుక గొయ్యి

హైదరాబాద్: తెలంగాణలో పొలిటికల్ హైటెన్షన్ పెరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి హైకోర్టు విధించిన గడువు సమీపిస్తోంది. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో స్పీకర్ నిర్ణయం తీసుకోక తప్పని పరిస్థితి నెలకొంది. మరోవైపు బీఆర్ఎస్‌కు దక్కాల్సిన పీఏసీ ఛైర్మన పదవి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కేటాయించింది. దీంతో బీఆర్ఎస్ రగిలిపోతోంది. మరోవైపు కోర్టు గడువు సమీపిస్తోంది. దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ నిర్ణయం ఏంటన్నది ఉత్కంఠ రేపుతోంది. పీఏసీ ఛైర్మన్ నియామకంపై ఇప్పటికే స్పీకర్ విమర్శలు ఎదుర్కొంటున్నారు. రాజ్యాంగ పదవిలో ఉండి రూల్స్‌కు విరుద్ధంగా నిర్ణయం తీసుకోవడంపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. అయితే స్పీకర్ నిర్ణయం వెనుక పెద్ద వ్యూహమే ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యే భవితవ్యంపైనా స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. అరికెపూడి గాంధీని బీఆర్ఎస్ సభ్యుడుగానే పరిగణిస్తూ.. తొమ్మిది మంది విషయంలో స్పీకర్ మరో కీలక నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఉప ఎన్నికలు రాకుండా.. అనర్హత వేటు పడకుండా స్పీకర్ నిర్ణయం ఉంటుందని తెలుస్తోంది. ఎమ్మెల్యేలను అనర్హత నుంచి బయట పడేసేందుకు అధికార కాంగ్రెస్ వ్యూహాలు సిద్ధం చేస్తోందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలంతా ఒకటే కారణం చెబుతున్నారు. తమ నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారామని అంటున్నారు. అధికార పార్టీలో ఉంటే నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని, తద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని చెబుతున్నారు. ఇది బీఆర్ఎస్‌ను ఇరుకున పెడుతోంది. గతంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఇదే విషయం చెప్పారు. ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారూ అదే చెబుతున్నారు. ఈ పరిస్థితిలో ఎమ్మెల్యేల భవితవ్యంపై ఉత్కంఠ పెరుగుతోంది.

# రైతులు రుణమాఫీ కోసం సెల్ఫీల నిరసన

మెదక్: రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. సగం మంది రైతులకు కూడా కాంగ్రెస్ సర్కారు రుణమాఫీ చేయలేదంటూ రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే వైవిధ్యంగా పలుమార్లు ఆందోళనలు చేపట్టిన రైతులు తాజాగా 'సెల్ఫీ ఫర్ రుణమాఫీ' పేరుతో వినూత్న ఉద్యమం చేపట్టారు. ఇందులో భాగంగా సోషల్ మీడియా ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపేందుకు వీలుగా సెల్ఫీ వీడియోలు తీసుకుని పంపుతున్నారు. రైతులంతా ఒక్కచోట చేరి 'సెల్ఫీ ఫర్ రుణమాఫీ' వీడియోలు తీసి ట్విట్టర్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా సీఎంవోకు పంపే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

పొలంలో పాసుబుక్కులతో సెల్ఫీలు

ఈ క్రమంలోనే ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోనీ ముఖరా (కే) గ్రామంలోనీ రుణమాఫీ కానీ రైతులు పంట పొలాల్లో వినూత్న నిరసన చేపట్టారు. రెండు లక్షలకు మించి బకాయిలు ఉన్న రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తు పంట పొలాల్లో పట్టా పాస్ పుస్తకాలతో సెల్ఫీలు దిగి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించారు. రెండు లక్షలకు పైగా ఉన్న రైతు రుణాలను వెంటనే మాఫీ చేయాలనీ, రైతు భరోసా డబ్బులను వెంటనే రైతుల అకౌంట్లలో జమ చేయాలనీ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని, రైతులకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులంతా కలిసి సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

సిద్ధిపేటలో సేమ్ సీన్

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో కూడా రుణమాఫీ కానీ రైతులు.. "సెల్ఫీ ఫర్ రుణమాఫీ" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం ధర్మారం గ్రామంలోని రైతులు అందరూ కలిసి ఒకచోట చేరి "సెల్ఫీ ఫర్ రుణమాఫీ" వీడియోలు తీసి సీఎంవోకు చేరేలా ఫేస్ బుక్, ట్విట్టర్ తదితర సోషల్ మీడియా మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, నాయకులు మాట్లాడుతూ.. రుణ మాఫీ కానీ రైతులు ఎంత మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. వారి వేదనను కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిపేందుకే ఈ డిజిటల్ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. రుణ మాఫీ చేసిన అని జబ్బలు చరుచుకుంటున్న ముఖ్యమంత్రికి.. రైతులు గట్టి జవాబు చెబుతూ.. సెల్ఫీ వీడియోలు తీసి పంపారని తెలిపారు.

ధర్మారంలోనే 300 రైతులు

సిద్ధిపేట జిల్లాలోని ఒక్క ధర్మారం గ్రామంలోనే 300 మంది రైతులు సీఎం రేవంత్ రెడ్డికి సెల్ఫీ వీడియోలు తీసి పంపారు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు.. రుణమాఫీ కానీ రైతుల సెల్ఫీ వీడియోలే గుణపాఠం చెబు తాయని నాయకులు హెచ్చరిస్తున్నారు. సీఎం, మంత్రులు వందశాతం రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్పితే.. సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదంటూ వారు ఆరోపించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి అలోచించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీఎం రేవంత్ ని రైతులు సెల్ఫీ వీడియోల ద్వారా డిజిటల్ ర్యాగింగ్ చేస్తారంటూ హెచ్చరించారు. రుణమాఫీ చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ సెల్ఫీ వీడియో ఉద్యమం లేపడం ఖాయం అన్నారు.

# నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూపులు

మహబూబ్ నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తుండడం.. దసరా, దీపావళి పండగల నేపథ్యంలో నామినేటెడ్ పోస్టులు ప్రకటిస్తారన్న ఆశాభావంతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. దసరాలోపు ఆ దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతుండడంతో ఆశావహులు తమ తమ మార్గాల్లో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న మార్కెట్ కమిటీల ఎంపిక దాదాపు పూర్తి కావడంతో మిగతా కమిటీల ఏర్పాట్ల అంశంపై పార్టీ శ్రేణుల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. అన్ని జిల్లాలకు డీసీసీ అధ్యక్షుల నియామకంతో పాటు మరికొన్ని పోస్టుల భర్తీ కావాల్సి ఉంది.

ముఖ్యంగా ముడా ఛైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది. సీఎం సొంత జిల్లా కావడంతో పార్టీ కోసం పనిచేసిన నేతలకు, కార్యకర్తలకు అన్ని విధాల మేలు జరుగుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న మార్కెట్ కమిటీల ఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తి కావస్తుంది. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలలో సమర్థవంతంగా పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు మార్కెట్ కమిటీలలో అవకాశాలు కల్పించారు. ఈ కమిటీలు పూర్తికావచ్చిన నేపథ్యంలో మిగతా కమిటీల ఏర్పాట్ల అంశంపై పార్టీ శ్రేణులలో చర్చలు జరుగుతున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లా కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలకు కాకుండా మిగతా ప్రజానీకానికి కూడా మహబూబ్ నగర్ ముడా ఛైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది. మహబూబ్ నగర్, భూత్పూర్, జడ్చర్ల నియోజకవర్గాలలోని పలు గ్రామాలను కలుపుకోవడం ద్వారా ఏర్పాటు అయిన ముడా ఛైర్మన్ గిరి ఎవరికి దక్కుతుందోనని ఆసక్తికరంగా చర్చలు జరుగుతున్నాయి. కీలకమైన ఈ పదవి ఖాళీ అయి 9 నెలలు దాటుతున్నా కొత్తవారిని ప్రభుత్వం ఇప్పటికి ఎంపిక చేయలేదు. ఛైర్మన్ పదవితోపాటు జిల్లా, రాష్ట్రస్థాయి పెదవులు కూడా భర్తీ కాకున్న ఉన్న నేపథ్యంలో మరి కొంతమందికి తప్పనిసరిగా అవకాశాలు లభిస్తాయి అన్న ఆశలో ఆశావహులు ఉన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని కొత్త జిల్లాలకు కొత్తగా డీసీసీ అధ్యక్షులు నియామకం కావలసి ఉంది. వీటితోపాటు మరికొన్ని పోస్టుల భర్తీ జరగాల్సి ఉంది. సీఎం సొంత జిల్లా కావడంతో అన్ని విధాల మేలు జరుగుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# భారత్ కు భవిష్యత్తు

న్యూయార్క్: అమెరికాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. రెండో రోజు పలు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. న్యూయార్క్లో 'మోదీ అండ్ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. అంతేకాకుండా.. వ్యాపార, టెక్ దిగ్గజాలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి ప్రత్యేకంగా చర్చించారు. న్యూయార్క్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ లో ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ కూడా పాల్గొన్నారు. రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన అనంతరం ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ అద్భుతమైన విద్యార్థి అంటూ ప్రశంసించారు..ప్రధాని మోదీ నిత్య విద్యార్థి అని.. తాను అతనిని కలిసిన ప్రతిసారీ, అతను సాంకేతికత గురించి మరింత తెలుసుకోవాలనుకుంటారని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఒక కొత్త పరిశ్రమ అని.. తాను భారతదేశంతో లోతైన మార్గంలో భాగస్వామిగా ఉండటానికి ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. మేము భారతదేశంలోని అనేక కంపెనీలు, స్టార్టప్‌లు, ఎమెలతో భాగస్వామ్యం కోసం ఎదురుస్తున్నామని తెలిపారు. ౦ఎ నిజంగా కంప్యూటింగ్‌ను ప్రజాస్వామ్యం చేస్తుంది.. అవకాశాలను అందిస్తుంది.. ఇది భారతదేశ శకం.. అద్భుతమైన అవకాశాలను అందిస్తుందని తెలిపారు. అంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలంటూ ప్రపంచ టెక్ సంస్థలకు సూచించారు. భారతదేశం మూడవ అతిపెద్ద స్టార్టప్ ఆర్థిక వ్యవస్థకు నిలయం.. కాబట్టి ఈ కొత్త తరం స్టార్టప్‌లు అన్నీ ౦ఎపై ఆధారపడి ఉంటాయి.. అలా చేయడానికి.. ౦ఎ మౌలిక సదుపాయాలను కలిగి ఉండాలి.. భారత్ లో ఇవన్నీ ఉన్నాయి..

# చివరి ప్రయత్నాల్లో ఆశావహులు

నల్గోండ: ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. దసరా పండుగలోపే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశాలు ఉన్నాయన్న సమాచారంతో జిల్లా ఎమ్మెల్యేలు ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ లో ఇప్పటికే జిల్లా నుంచి సాగునీటి శాఖ మంత్రిగా ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి (హుజూర్ నగర్ ) , ఆర్ అండ్ బి శాఖ మంత్రిగా కోమటిరెడ్డి (నల్గొండ) ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచీ మంత్రి వర్గంలో చోటుకోసం కాచుక్కూర్చున్న వారిలో ప్రథముడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తాజాగా మరికొందరి పేర్లు తెరపైకి వస్తున్నాయి.ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2023 జరిగిన ఎన్నికల్లో 11 చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విజయం సాధించారు. ఒక్క సూర్యాపేటలో మాత్రమే బీఆర్ఎస్ నెగ్గింది. కాగా, పదకొండు మంది ఎమ్మెల్యేలకు గాను ఇప్పటికే ఇద్దరు రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్నారు. అంటే ఇంకా ఏడుగురు ఎమ్మెల్యేలు మిగిలి ఉండగా, వీరిలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్ శాసనసభలో ప్రభుత్వ విప్ పదవిలో ఉన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి శాసన సభలో అంచనాల కమిటీ (ఎస్టిమేట్స్ కమిటీ)కి చైర్మన్ గా ఇటీవలే నియమితులయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు పొందిన వారు నలుగురు ఉన్నట్లు లెక్క.వీరు కాకుండా ఇంకా మందుల సామేలు (తుంగతుర్తి), వేముల వీరేశం (నకిరేకల్), బత్తుల లక్ష్మారెడ్డి (మిర్యాలగూడ), కుందూరు జైవీర్ రెడ్డి (నాగార్జున సాగర్), బాలూ నాయక్ (దేవరకొండ), కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు), కుంభం అనిల్ కుమార్ రెడ్డి (భువనగిరి) ఉన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో సీఎం సహా 18 మందికి అవకాశం ఉండగా, మరో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది నెలలు గడిచిపోయాక ఆ ఆరు ఖాళీలను భర్తీ చేసేందుకు కసరత్తు జరుగుతోందని, దసరా లోగా మంత్రి వర్గ విస్తరణ ఉంటుందన్న సమాచారంతో జిల్లాలోని అయిదుగురు ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఎవరి సమీకరణలు వారివి మంత్రి వర్గంలో అవకాశం కోసం ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యేలకు ఎవరి లెక్కలు వారికి ఉన్నాయి. 2023 ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి వెనక్కి వచ్చి తిరిగి కాంగ్రెస్ లో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి పదవి ఇస్తామన్న హామీ మేరకే ఆయన కాంగ్రెస్ లో చేరారని ఆయన దగ్గరి అనుచర నాయకులు చెబుతున్నారు. కానీ, ఒకే కుటుంబం నుంచి ఇద్దరి మంత్రి పదవులు దక్కుతాయా అన్న ప్రశ్నలూ ఉన్నాయి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే మంత్రి వర్గంలో ఉన్నందున రాజగోపాల్ రెడ్డికి అవకాశం లభిస్తుందా లేదా అన్నది ప్రశ్నార్థకంగానే కనిపిస్తున్నా, రాజగోపాల్ రెడ్డి తనకు ఢిల్లీలో ఏఐసీసీ స్థాయిలోఉన్న పరిచయాలతో గట్టిగానే ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు.

ఎస్సీ (మాదిగ) కోటాలో..

రాష్ట్ర మంత్రి వర్గంలో డిప్యూటీ సీఎంగా ఉన్న మల్లు భట్టు విక్రమార్క ఎస్సీ వర్గానికే చెందిన వారైనా ఆయన మాల కులానికి చెందిన వారు. అదే మాదిరిగా ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నదామోదరం రాజనర్సింహ ఎస్సీ వర్గానికే చెందిన ఆయన ఉప కులం వేరు. దీంతో ఎస్సీ మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితోపాటు బీజేపీ నుంచే తిరిగి కాంగ్రెస్ గూటికి చేరిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామికి కూడా మంత్రి పదవి హామీ ఉన్నట్లు చెబుతున్నారు. కానీ, ఆయన కూడా ఎస్సీ మాల కులానికి చెందిన వారు కావడంతో మాదిగలకే అవకాశం ఎక్కువగా ఉంటుందున్న సమీకరణల నేపథ్యంలో వేముల వీరేశం, మందుల సామేలు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం

బీసీ (యాదవ) కోటాలో..

తెలంగాణలో బీసీల్లో ప్రధానమైన కులాల్లో యాదవ ఒకటి. మంత్రి వర్గంలో బీసీ (గౌడ్) లనుంచి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నా.. మరో మేజర్ క్యాస్ట్ అయిన యాదవుల నుంచి ప్రాతినిధ్యం లేకపోవడంతో, ప్రభుత్వ విప్ గా ఉన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్ తనకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని అధిష్టానం వద్ద ప్రయత్నాలు మొదలు పెట్టారు.

ఎస్టీ ( మైదాన ప్రాంత గిరిజనులు ) కోటాలో..

మంత్రి వర్గంలో ఎస్టీ కోటాలో ఇప్పటికే ములుగు ఎమ్మెల్యే ధనసని అనసూయ అలియాస్ సీతక్క మంత్రిగా ఉన్నారు. అయితే, ఆమె ఎస్టీ ఆదివాసీ కావడంతో ఎస్టీ లంబాడ (మైదాన ప్రాంత గిరిజనులు) లకు అవకాశం కల్పించాలన్న డిమాండ్ ఉంది. దీంతో కాంగ్రెస్ లో సీనియర్ గా ఉన్న(గతంలో ఒకసారి ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన) దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్ మంత్రి పదవి ప్రయత్నాల్లో ఉన్నారు. మొత్తంగా ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి అయిదుగురు ఎమ్మెల్యేలు మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తుండడం ఆసక్తికరంగా మారింది. వీరిలో ఆలేరు, తుంగతుర్తి ఎమ్మెల్యేలు మొదటి సారి అసెంబ్లీకి ఎన్నికైన వారు కాగా, వీరేశం, బాలూనాయక్ రెండేసి సార్లు ఎమ్మెల్యేలుగా విజయాలు సాధించినవారు. రాజగోపాల్ రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు, ఆయన ఎంపీగా,ఎమ్మెల్సీగా కూడా పనిచేసిన అనుభవం ఉన్నవారు కావడం విశేషం.

# సవాళ్లపై కొత్త చర్చలు

హైదరాబాద్: మనదేశంలో సామాన్యులపై, మధ్యతరగతి వారిపై చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. కానీ పెద్ద విషయంలో మాత్రం నిశ్శబ్దంగా మారుతుంది. ఏదో ఉరుము ఉరిమినట్టు.. పిడుగు పడినట్టు అప్పుడప్పుడు న్యాయస్థానం స్పందిస్తుంది.. కానీ అప్పటికే పెద్దలు సర్దేసుకుంటారు. చర్యలు తీసుకునేలోగానే దేశం దాటి వెళ్లిపోతారు.. ఇలాంటి ఉదంతాలు ఎన్నో మనదేశంలో చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ సామాన్యులు, మధ్యతరగతివారు ప్రజాస్వామ్యాన్ని నమ్ముతుంటారు. న్యాయస్థానాల పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తారు. అంత నమ్మకాన్ని కలిగి ఉన్నా వారి విషయంలో న్యాయం అనేది ఎండమావే.ఎన్నికలు లేకపోయినప్పటికీ తెలంగాణలో రాజకీయాలు హాట్ హాట్ గా కొనసాగుతున్నాయి.. అధికారం పోయిందనే బాధ భారత రాష్ట్ర సమితిలో ఉంది. అధికారం దక్కిందనే గర్వం కాంగ్రెస్ పార్టీలో ఉంది. దీంతో కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి అడుగును భారత రాష్ట్ర సమితి జాగ్రత్తగా పరిశీలిస్తోంది. భారత రాష్ట్ర సమితి పలికే ప్రతి మాటకు కాంగ్రెస్ పార్టీ గట్టి కౌంటర్ ఇస్తోంది. అమెరికాలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం కుదుర్చుకున్న పెట్టుబడుల నుంచి మొదలుపెడితే అమృత్ పథకం వరకు ప్రతి విషయాన్ని భారత రాష్ట్ర సమితి తెరపైకి తీసుకొస్తుండగా .. వాటికి కాంగ్రెస్ పార్టీ గట్టిగా కౌంటర్ ఇచ్చుకుంటూ వస్తోంది. అయితే ఈసారి అమృత్ పథకంలో 8,888 కోట్ల అక్రమాలు జరిగాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఆరోపణలు గల్లి స్థాయి నాయకుడు చేస్తే పెద్దగా పట్టించుకునేవారు కాదు. సాక్షాత్తు కేటీఆర్ అనడంతో సహజంగానే వీటికి ప్రాధాన్యం ఏర్పడింది. దీనికి కౌంటర్ గా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచలన విషయాలు తెరపైకి తెచ్చారు.. ఒకవేళ కేటీఆర్ అన్నట్టుగా అక్రమాలు జరిగితే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. శ్రీనివాస్ రెడ్డి దీటుగా సమాధానం ఇచ్చిన నేపథ్యంలో కేటీఆర్ స్పందించక తప్పలేదు. ఒకవేళ అక్రమాలు జరగలేదని నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ ప్రతి సవాల్ విసిరారు. పేరుపొందిన నాయకులు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకోవడంతో సహజంగానే తెలంగాణలో చర్చ మొదలైంది.. అయితే వీరిద్దరూ రాజీనామా చేస్తారా?, రాజకీయ సన్యాసం తీసుకుంటారా? నెవ్వర్. ఇలాంటి పనులు జరగవు. ఇలా రాజకీయ నాయకులు మాటమీద నిలబడరు. ఎందుకంటే అప్పటికప్పుడు ప్రజల్లో సింపతి కోసం వారు ఏవేవో కామెంట్లు చేస్తుంటారు. అంత తప్ప అందులో అవినీతిని కేటీఆర్ నిరూపించలేదు. టెండర్లను రేవంత్ రద్దు చేయలేదు.. కాకపోతే కొద్ది రోజులపాటు మీడియాకు పతాక శీర్షికల స్థాయి వార్తలు లభిస్తాయి. సోషల్ మీడియాలో కొట్టుకోవడానికి ఉపకరిస్తాయి. అంతేతప్ప.. అంతకుమించి ఏమీ లేదు

రాజకీయ సన్యాసం చేస్తా

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక కుంభకోణాలు జరిగాయని భారత రాష్ట్ర సమితి నాయకులు ఆరోపిస్తున్నారు. ఇటీవల పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రి అమెరికా వెళ్లి పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇందులో స్వచ్ఛ్ బయో అనే కంపెనీ కూడా ఉ ంది. అయితే ఈ కంపెనీ ముఖ్యమంత్రి సోదరుడికి చెందిందని.. దానికి భారీగా వ్యాపారం నిర్వహించే స్థాయి లేదని.. ఉద్యోగాలు ఇచ్చే అర్హత లేదని .. తెరపైకి సంచలన విషయాలను తీసుకొచ్చింది. ఇది ప్రభుత్వానికి తీవ్ర ఇబ్బంది కలిగించడంతో కంపెనీల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాల వివరాలను జయేశ్ రంజన్ విలేకరుల ఎదుట చెప్పాల్సి వచ్చింది. అయితే ఇదే సమయంలో ఆలస్యంగా మేల్కొన్న కాంగ్రెస్ పార్టీ.. నాడు కేటీఆర్ పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు భువి బయో కెమికల్స్, ధాత్రి సిలికేట్స్ కంపెనీల వ్యవహారాలను వెలుగులోకి తెచ్చింది. దీంతో ఈ పంచాయితీ అటు కాంగ్రెస్, ఇటు భారత రాష్ట్ర సమితి మధ్య కొద్ది రోజులపాటు జరిగింది. ఆ తర్వాత హైడ్రా వ్యవహారం సంచలనం సృష్టించింది. ఇప్పుడు ఈ విషయాలు మొత్తం పాతవి అయిపోయాయనుకుంటా.. ఇప్పుడు కొత్తగా అమృత్ పథకానికి సంబంధించిన కాంట్రాక్టుల వ్యవహారం తెరపైకి వచ్చింది. అయితే ఇందులో పనులను ముఖ్యమంత్రి బావమరిది (సతీమణి సోదరుడు) సూదిని సృజన్ రెడ్డి కి కేటాయించారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవిని కోల్పోతారని స్పష్టం చేశారు. దమ్ముంటే దర్యాప్తు జరిపించాలని, సీజే దగ్గరికి వెళ్దామని, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ నైనా ఆశ్రయిద్దామని కేటీఆర్ సవాల్ చేశారు. అంతకుముందు ఈ విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. అమృత్ పథకంలో అవినీతి జరిగిందని చెబితే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని పొంగులేటి సవాల్ విసిరారు. పొంగులేటి సవాల్ విసిరిన ఒక్కరోజు తర్వాత కేటీఆర్ మీడియా ముందుకు వచ్చారు.అమృత్ పథకంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని.. రేవంత్ రెడ్డి తన సొంత బామ్మర్ది కి అక్రమంగా టెండర్లు కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారం రేవంతం మెడకు చుట్టుకుంటుందని హెచ్చరించారు.. "సృజన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయాన బావమరిది. ఆయన కంపెనీకి రెండు కోట్ల లాభం మాత్రమే ఉంది. అలాంటి కంపెనీకి వెయ్యి కోట్ల కాంట్రాక్టు ఎందుకు ఇచ్చారు? ఇలా ఎందుకు చేశారు? ఇందులో అవినీతి లేదని చెబితే ఎవరైనా నమ్ముతారా" అని కేటీఆర్ ఆరోపించారు.. తప్పుని ఒప్పుకొని టెండర్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు."రేవంత్ టెండర్లను రద్దు చేయని పక్షంలో సోనియా గాంధీ, అశోక్ చవన్, యడ్యూరప్ప మాదిరిగా పదవులను కోల్పోవాల్సి ఉంటుందని" కేటీఆర్ అన్నారు.. కేటీఆర్ చేసిన ఆరోపణల నేపథ్యంలో.. కాంగ్రెస్ పార్టీ కూడా అలర్ట్ అయింది. కేటీఆర్ కు ధీటుగా సమాధానాలు ఇస్తోంది.

# ఏది బఫర్ జోన్..? ఏదీ ఎఫ్టీఎల్..?

## హైడ్రా' బాధితుల ఉసురు ఎవరికి

హైదరాబాద్: ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చేందుకు తెలంగాణ ప్రభుత్వం హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చింది. ఇప్పటివరకు పదుల సంఖ్యలో నిర్మాణాలను నేలమట్టం చేయగా.. వెయ్యి ఎకరాలకు పైగా భూమిని రికవరీ చేశారు. అయితే.. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలు విమర్శలకు దారితీస్తున్నాయి. ప్రజల నుంచి కూడా పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా హైడ్రా సామాన్యుల బతుకులను బుగ్గి చేస్తోందనే అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి. ఉన్నోడికి, లేనోడికి ఒకే న్యాయం అని చెప్పినప్పటికీ.. పేదలు మాత్రం భారీ ఎత్తున నష్టపోతున్నారని సర్వత్రా అభిప్రాయం వ్యక్తం అవుతోంది. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పరిధిలోని నిర్మాణాలను కూల్చివేస్తున్నామని హైడ్రా కానీ, ప్రభుత్వం కానీ చెప్తోంది. అయితే.. ప్రజలకు మాత్రం ఏది బఫర్ జోన్, ఏది ఎఫ్టీఎల్ అనే అంశంపై క్లారిటీ లేకుండా పోయింది. ఎంతో కష్టపడి ఇల్లు కొనుగోలు చేస్తే ఇప్పుడు దానిని బఫర్ జోన్ అని, ఎఫ్టీఎల్ నిర్మాణం అంటూ చెబుతుండడంతో పేదప్రజలంతా ఆందోళనలో పడిపోతున్నారు. ప్రభుత్వం నుంచి కూడా ఇప్పటివరకు బఫర్ జోన్, ఎఫ్టీఎల్ నిర్మాణాలపై ఎలాంటి లిస్ట్ ఇవ్వలేదు. దాంతో ఎప్పుడు ఆ బిల్డింగ్ నేలమట్టం అవుతుందా అని ఎవరికి అర్థం కాని పరిస్థితి.ఒక పేదోడు ఇల్లు కొనుగోలు చేయాలన్నా.. ఇల్లు నిర్మించుకోవాలన్నా దశాబ్దాల కాలం సమయం పడుతుంది. ఎంతో ప్లానింగ్ ఉంటే కానీ ఒక ఇల్లును సంపాదించు కోలేం. నిద్రహారాలు మాని.. పగలు రాత్రిళ్లు కష్టపడి.. ఇంటి కలను నెరవేర్చుకునేందుకు కష్టపడుతుంటారు. అలా రూపాయి రూపాయి పోగేసి చాలా మంది ఇళ్లను కొనుగోలు చేశారు. అయితే.. తమ ఇళ్లు బఫర్ జోన్లు, ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నాయని వారికి కూడా తెలియదు. ముందుగా పర్మిషన్లు, పత్రాలను చూసే వారు ఆ మేరకు కొనుగోలు చేశారు. కోట్లకు కోట్లు పెట్టి కొనుగోలు చేసిన ఇళ్లు ఇప్పుడు నేలమట్టం అవుతున్నాయి. ఎవరైనా తెలిసి చేస్తే అది నేరం అవుతుంది.. తెలియక చేస్తే అది పొరపాటు అవుతుంది. అయితే.. ఇక్కడ జరిగింది పొరపాటే. మరి ఆ పొరపాటును సరిదిద్దే అవకాశం లేదా..? పొరపాటుకు కోట్ల రూపాయలు నష్టపోవా ల్సిందే..? అనే అభిప్రాయం ఇప్పుడు సర్వత్రా వినిపిస్తోంది. నిన్న కూకట్పల్లి, అమిన్ పూర్ పరిధిలో హైడ్రా అక్రమ కట్టడాలను కూల్చేసింది. ఈ క్రమంలో బాధితుల నుంచి పెద్ద ఎత్తున రోదనలు వినిపిం చాయి. అధికారులు, పోలీసుల కాళ్లు వేళ్లా పడ్డారు. అయ్యా కాపాడండి అంటూ వేడుకున్నారు. కోట్లాది రూపాయల పెట్టుబడి పెట్టి ప్రజలు అక్కడ నివాసం ఉ ండిపోయారు. ఒక్కసారిగా హైడ్రా అధికారులు వచ్చి కూల్చివేతలు ప్రారంభించడంతో బాధితులంతా ఏం చేయాలో తెలీక బాధితులు ఏడ్చేశారు. కనీసం తమకు వారం రోజులైనా సమయం ఇవ్వాలంటూ కోరారు. కానీ.. అధికారులు తమకు ఉన్న నిబంధనల ప్రకారం వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రజలు అంతలా వేడుకున్నా హైడ్రా అధికారులు కనీసం కనికరించలేదు. తమ డ్యూటీని తాము చేసుకుంటూ వెళ్లారు. కనీసం వాటిల్లోని సామగ్రిని అయినా తీసుకొని వెళ్తామని, ఒక్క రోజు సమయం అయినా ఇవ్వాలని అన్నారు. అయినా అధికారులు మాత్రం ససేమిరా అన్నారు. దాంతో కోట్లాది రూపాయలు ఆస్తులు నేలమట్టం అయ్యాయి. మధ్య తరగతి కుటుంబాల జీవిత కాలం కష్టార్జితం కళ్లెదుటే కూలిపోతుంటే వారి ఆక్రోశం అంతాఇంతా కాదు. దేవుడా.. ఏంటి మాకు ఈ దుస్థితి అని వేడుకున్నారు. అయినా.. కనికరం లేని హైడ్రా కేవలం నిన్న ఒక్క రోజే హైడ్రా సుమారు 8 ఎకరాల స్థలాన్ని కైవసం చేసుకుంది.పేద, మధ్య తరగతి ప్రజలకు ఇల్లు కట్టుకోవాలనే కల ఉంటుంది. అయితే దానికి కొంత డబ్బు పోగేసి.. మరికొంత బ్యాంకు లోన్లు తీసుకొని కొనుగోలు చేస్తుంటారు. నిన్న హైడ్రా కూల్చివేతల్లో చాలా మంది బాధితులు ఇలానే కొనుగోలు చేశారు. కోటి రూపాయల్లో 20శాతం సొంతంగా పే చేసి.. మిగితా 80 శాతం వారు లోన్ల రూపకంగా తీసుకున్నారు. నిత్యం కష్టపడుతూ ఏదో ఒక రకంగా ఈఎంఐలు కడుతూ వస్తున్నారు. ఒక్కసారిగా హైడ్రా తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు బాధితుల ఈఎంఐల పరిస్థితి ఏంటనేది ప్రశ్నగా మిగిలిందిఅక్రమ కట్టడాలని హైడ్రా కూల్చివేస్తోంది. అయితే.. దీనికి బాధ్యులెవరు..? దీనికి బాధ్యత ఎవరిది..? కోట్లాది రూపాయల పేదల ఆస్తులకు రక్షణగా నిలిచేది ఎవరు..? ఇప్పుడు సర్వత్రా ఇవే ప్రశ్నలు వినిపిస్తునానయి. కోట్లాది రూపాయలతో కొన్న ఇళ్లకు ఆ సందర్భంలో అధికారులే అన్నిరకాల అనుమతులు ఇచ్చారు. బాధితులు సైతం ఆయా డాక్యుమెంట్లను చూసుకొని వాటిని కొనుగోలు చేశారు. ఆ సందర్భంలో బిల్డర్లు కానీ, రియల్ ఎస్టేట్ వ్యాపారులను నమ్మి ఆ రకంగా కొన్నారు. అయితే.. జీహెచ్ఎంసీ నుంచి, రెవెన్యూ పరంగా దాదాపు అనుమతులు వచ్చాయి. మరి ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న వాటికి ఆ సందర్భంలో ఎలా అనుమతులు ఇచ్చారు అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఎవరో చేసిన తప్పిదాలకు ఇప్పుడు పేదలు నష్టపోవాల్సిందేనా..? ప్రభుత్వం వీరికి చెప్పే సమాధానం ఏంటి..? వీరికి భరోసా ఇచ్చే వారు ఎవరు..? చట్టం ప్రకారం పోతున్నామని హైడ్రా చెబుతున్నప్పటికీ ఆ చట్టం కొంత మందికే చుట్టంలా మారిందని ఇప్పుడు విమర్శలు వస్తున్నాయి. అనుమతులు ఇచ్చిన వారిని, అమ్మినవాడిని వదిలి కొన్న వారికి శిక్ష వేయడం ఏంటని వినిపిస్తున్న మాటలు. హైడ్రా పెద్దోళ్లను వదిలి పేదలను మాత్రమే టార్గెట్ చేస్తున్నదనే పేదలు ముక్తకంఠంతో వినిపిస్తున్నారు. దాంతో ఇప్పుడు ప్రజల నుంచి నిలదీతలు మొదలు కావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. చట్టరీత్యా నేరాలకు పాల్పడిన వారిని పేదలను శిక్షించడంపై ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైంది. అధికారంలో ఉన్న వారు బెదిరించడానికో.. బ్లాక్ మెయిల్ చేయడానికి వస్తే ప్రజల నుంచి నిలదీతలు రావాల్సిన అవసరం ఉందని సర్వత్రా వినిపిస్తోంది.

# ముందస్తు నోటీసులిచ్చిన తరువాతే కూల్చివేతలు

సంగారెడ్డి: ముందస్తు సమాచారమిచ్చిన తర్వాతే ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా సహకారంతో కూల్చివేతలు చేపట్టామని అమీన్ పూర్ తహశీల్దార్ రాధా చెప్పారు. ఈ భవనాలపై 2022 నుంచే రెవెన్యూ శాఖ పోరాటం చేస్తోందని, పలుమార్లు కూల్చివేసినా ఆ యజమానులు పట్టించుకోకుండా నిర్మాణాలు చేశారన్నారు. ఒక్కరోజులో నోటీసులిచ్చి మరుసటి రోజు కూల్చివేస్తున్నారంటూ తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్నారు. కిష్టారెడ్డిపేటలోని 164 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో మూడు భారీ భవనాలు, పటేల్ గూడ సర్వే నంబర్ 12, 208 ఇల్లీగల్ లే అవుట్ లో నిర్మించిన 26 ఇళ్లను కూల్చివేశామన్నారు. మరో ఐదు ఇళ్లల్లో నివాసం ఉంటున్నారని వాటిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. వీటిపై మూడేళ్లుగా రెవెన్యూ శాఖ పలుమార్లు నోటీసులు ఇచ్చి చర్యలు సైతం తీసుకుందన్నారు. ప్రభుత్వం, హైడ్రా పూర్తి సహకారంతో పూర్తిగా నేలమట్టం చేశామని, ప్రభుత్వ అధికారులు చాలా విశ్వసనీయతతో పనిచేస్తామన్నారు. ప్రజలు సహకరిస్తే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యత మాది అని తహశీల్దార్ రాధా చెప్పారు. ముమ్ముందు మరిన్ని కూల్చివేతలు ఉండనున్నట్లు తెలిపారు.

# చిరు వ్యాపారాలను సహకార బ్యాంకులు ప్రోత్సహించాలి

హైదరాబాద్: ప్రధాని మోదీ ప్రభుత్వం ఎంఎస్ ఎంఈ ద్వారా అందిస్తున్న వడ్డీ లేని రుణాలు మాదిరిగా సహకార బ్యాంకులు చిరు వ్యాపారులకు. చిన్న తరహా పరిశ్రమలకు అందించి ప్రోత్సాహించాలని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి కోరారు. మలక్ పేట లో నిర్వహించిన తిరుమల బ్యాంక్ 27వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తక్కువ వడ్డీ రేట్లకు రుణాలందించే సహకార బ్యాంకు ద్వారా పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో సహకార బ్యాంకింగ్ వ్యవస్థ తనదైన ముద్రను వేసిందని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు బ్యాంక్ చైర్మన్ చంద్రశేఖర్ అందిస్తున్న సేవలను కొనియాడారు. చిన్న బ్యాంకుల మీద ఎక్కువ దృష్టి పెట్టాలని, చిన్న వినియోగదారులకు చక్కటి సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మల్లికార్జునరావు, దుర్గాప్రసాద్, గోపికృష్ణ మానేపల్లి, రామన్న దొర,హరిహర కుమార్, బ్యాంక్ డైరెక్టర్లు, ఖాతాదారులు, వినియోగదారులు తదితరులు హాజరయ్యారు. అనంతరం మొబైల్ యాప్ ను ప్రారంభించారు.

# వృద్ధురాలిపై దాడి బంగారం దోపిడి

మేడ్చల్: శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ముడుచింతలపల్లి మండలం, జగ్గంగూడ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది.ఇంటి పక్కనే అద్దెకు ఉంటున్న భార్యభర్తలు బర్త్ డే పార్టీ అని ఇంటి యజమాని అయినా వృద్ధురాలు శివ్వ రాములమ్మ ను పిలిచి, కళ్ళు చేతులు కట్టేసి,నోట్లో గుడ్డలు కుక్కి ఆమె వంటి పై ఉన్న 10 తులాల బంగారం, 25 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు.కాసేపటికి వృద్ధురాలు నోట్లోని గుడ్డలు తీసుకోని కిటికీలోనుండి అరవడంతో చుట్టుపక్కల వారు ఆ వృద్ధురాలి ఇంటికి చేరుకొని చూడగా స్వల్ప గాయలు అయ్యాయి. స్థానికులు ఆమెను ములుగులోని ఆర్ వి ఏం హిస్పిటల్ కు తరలించారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దారియాప్తు చేస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆ దంపతులు వారం క్రితమే అద్దెకు దిగారని వారికీ ఇంట్లోకి సామాన్లు లేకపోతే వృద్ధురాలే ఇచ్చిందని తెలిపారు. దొంగతనానికి పాల్పడ్డ దుండగుల కోసం పోలీసులు సీసీ కెమెరాలను పర్యవేక్షిస్తున్నారు.

# హైదరాబాద్ లో ఐటీ రైడ్స్

హైదరాబాద్: హైదరాబాద్లో మరోసారి ఐటీ రైడ్స్ కలకలం రేపాయి. ఉదయం ఐదు గంటల నుంచి ఓ న్యూస్ ఛానల్ అధినేత ఇళ్లు, కార్యాలయాలపై తనిఖీలు చేస్తున్నారు అధికారులు. హైదరాబాద్లోని కూకట్పల్లి, బంజారాహిల్స్ చెక్పోస్టు, మాదాపూర్ని ఇళ్లు, ఆఫీసుల్లో సోదాలు చేస్తున్నారు. బొల్లా రామకృష్ణ న్యూస్ ఛానల్తోపాటు ఫైనాన్స్, హాస్పిటల్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారు. ఎందుకు తనిఖీలు చేస్తున్నారు. వచ్చిన ఆరోపణలు ఏంటని మాత్రం బయటకు రావడం లేదు. దాదాపు పది మంది అధికారుల బృందం ఉదయం ఐదు గంటల నుంచి ఆయన నివాసాలు, కార్యాలయాల్లో క్షణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ప్రస్తుతం బొల్లా రామకృష్ణ కూకట్పల్లిలోని రెయిన్బో విస్టాస్ ఐ బ్యాక్లో నివాసం ఉంటున్నారు. అక్కడ కూడా అధికారులు సోదాలు చేస్తున్నారు. ఎవర్నీ అటుగా వెళ్లనీయడం లేదు.

# ధాన్యం రవాణా టెండర్లలో ఉద్రిక్తత

పెద్దపల్లి: పెద్దపల్లి కలెక్టరేట్ లో ధాన్యం రవాణా గోనే సంచుల రవాణా టెండర్ ప్రక్రియలో గందరగోళం నెలకొంది. లోకల్ నాన్ లోకల్ కాంట్రాక్టర్ల మధ్య తోపులాట జరగగా పోలీసులు వచ్చి ఇరువర్గాల వారిని సముదాయించారు... లోకల్ కాంట్రాక్టర్లకే ప్రాధాన్యమియాలని స్థానిక కాంట్రాక్టర్లు అంటుంన్నారు. ఓపెన్ టెండర్ కావడంతోనే టెండర్ వేయడానికి వచ్చామని కరీంనగర్ కు చెందిన లారీ కాంట్రాక్టర్లు అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ రైస్ మిల్లులకు ధాన్యం రవాణా చేయడం, గన్నీ బ్యాగుల టెండర్ల కోసం జిల్లా సివిల్సప్లయ్ అధికారులు ఓపన్ టెండర్ పిలిచారు. పెద్దపల్లి కలెక్టరేట్లోని సివిల్ సప్లయ్ ఆఫీసులో సోమవారం టెండర్లు వేయడానికి వచ్చిన కరీంనగర్ లారీ కాంట్రాక్టర్ పెద్దపల్లి,సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ సభ్యులు అడ్డుకున్నారు. రెండు అసోసియేషన్ సభ్యుల నడుమ తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసు కుంది. ఈ నేపథ్యంలో సుల్తానాబాద్ లారీ కాంట్రాక్టర్ కరీంనగర్ లారీ కాంట్రాక్టర్ యొక్క టెండర్ పత్రాలను గుంజుకొని పారిపోయారు. ఈ క్రమంలో ఆందోళన తీవ్రం కావడంతో పోలీసులు చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు. అనంతరం కరీంనగర్ లారీ కాంట్రాక్టర్ మరో సెట్ టెండర్ పేపర్లను కలెక్టర్కు అందజేశారు. ఈ సంరద్భంగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లారీ కాంట్రాక్టర్ మాట్లాడుతూ టెండర్ల వెనుక బడా బాబులు ఉన్నారని, వాళ్లే నాన్ లోకల్ వాల్లతో టెండర్లు తక్కువకు వేయిస్తున్నారని ఆరోపించారు.

# మాదాపూర్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత



మియాపూర్: ఆక్రమణలకు గురైన చెరువులు, నాలాలను పరిరక్షించడమే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు ప్రభుత్వం ఇటీవలే కేబినెట్ భేటీలో చట్టబద్ధత కల్పించడంతో మరింత దూకుడుగా ముందుకెళ్తోంది. ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు ఆస్కారం లేకుండా కమిషనర్ రంగనాథ్ డైరెక్షన్‌లో సంస్థ సైలెంట్‌గా తన పని తాను చేసుకుపోతోంది. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లా మాదాపూర్ ప్రాంతంలోని అక్రమ కట్టడాలను అధికారులు కూల్చివేశారు. పార్కు స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన వారిపై కొరడా ఝూళిపించారు. ముందుగా కావూరి హిల్స్ నిర్మాణాలను ఒక్కొక్కటిగా తొలగించారు. అయితే, కూల్చివేతలకు ఆక్రమణదారులు అడ్డుకునే అవకాశం ఉండటంతో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా భారీగా పోలీసులను మోహరించారు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కావూరి హిల్స్ కాలనీ అసోసియేషన్.. కాలనీలోని పార్క్ స్థలంలో ఓ స్పోర్ట్ అకాడమీకి షెడ్లు వేసి లీజుకు ఇచ్చింది. అయితే వాటి ద్వారా వచ్చిన డబ్బును వారు కాలనీ అభివృద్ధికి వినియోగిస్తున్నారు. పార్క్‌లో షెడ్లు వేయడంపై అక్కడున్న స్థానికులు కొందరు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదు. ఇటీవలే స్థానికులు ఈ విషయాన్ని హైడ్రా దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం అధికారులు రంగంలోకి దిగి అక్రమంగా నిర్మించిన షెడ్లను కూల్చివేశారు. కావూరి హిల్స్ పార్క్ పేరిట నేమ్ బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలాలను ఎవరు అక్రమించినా ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు. కాగా, పార్క్ స్థలాన్ని తాము 25 ఏండ్లకు గాను లీజుకు తీసుకున్నామని స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు తెలిపారు. గడువు ముగియక ముందే అన్యాయంగా తమ నిర్మాణాలను తొలగించారని ఆరోపించారు. ఇది ఇలా ఉండగా ఇన్నేండ్లు పార్కు స్థలాన్ని అబ్జర్వ్ చేసి ప్రయివేట్ వ్యక్తులకు లీజ్‌కివ్వడం ఏంటనీ పలువురు ప్రశ్నిస్తున్నారు. పార్కుల్లో కేవలం చెట్లను పెంచి మంచి వాతావరణాన్ని అందించాలి కానీ ఇలాంటి వ్యాపారాలు నిర్వహించడం సరికాదని పలు ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు.

# చార్జ్ అయితే... యూపీఐకి చెక్...

హైదరాబాద్: యూపీఐభారతదేశంలో వేగంగా విస్తరించింది, ప్రజల రోజువారీ జీవితంలో ఒక భాగమైంది. యూపీఐ వచ్చాక ప్రజలు బ్యాంక్‌లకు వెళ్లడం కూడా తగ్గించారు. గతంలో పెనుభూతంలా భారత్‌ను ఊపేసిన చిల్లర సమస్య ఇప్పుడు కనిపించడం లేదు. ప్రపంచంలోని అనేక దేశాలు ఖఔఎ తరహా విధానాన్ని అవలంబిస్తున్నాయి, అక్కడ కూడా మన ఖఔఎని యాక్సెప్ట్ చేస్తున్నాయి. మరోవైపు... మన దేశంలో ప్రతి నెలా ఖఔఎ లావాదేవీలు వేగంగా పెరుగుతున్నాయి, ఫిజికల్ కరెన్సీ వినియోగం వేగంగా తగ్గిపోయింది. తాజాగా, ఓ సర్వేలో ఆశ్చర్యకరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఆ సర్వే ప్రకారం, యుపీఐ వినియోగం ఆపేస్తామని దాదాపు 75 శాతం మంది ప్రజలు కుండబద్ధలు కొట్టారు. యూపీఐ లావాదేవీలపై ఫీజ్ వసూలు చేస్తారన్న ఊహాగానాలు ప్రస్తుతం వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, లోకల్ సర్కిల్స్ అనే సంస్థ ఇటీవల దేశవ్యాప్తంగా ఒక సర్వే చేపట్టింది. ఈ ఏడాది జులై 15 - సెప్టెంబరు 20 తేదీల మధ్య ఆన్‌లైన్ పద్ధతిలో సర్వే జరిపింది. దేశంలోని 308 జిల్లాల్లో ఉన్న, వివిధ వర్గాలకు చెందిన 42,000 మంది నుంచి అభిప్రాయాలు సేకరించింది. దాదాపు 37 శాతం మంది ప్రజలు తమ మొత్తం ఖర్చులో 50 శాతాన్ని యూపీఐ ద్వారానే చెల్లిస్తున్నారని ఈ సర్వే వెల్లడించింది. యూపీఐ వచ్చాక డిజిటల్ లావాదేవీల కోసం క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డుల వినియోగం కూడా తగ్గింది. ఒకవేళ యూపీఐ లావాదేవీలపై ఛార్జీ విధిస్తే, యూపీఐ సర్వీస్‌ను వినియోగించడం కొనసాగిస్తారా అన్న ప్రశ్నను కూడా లోకల్ సర్కిల్స్ అడిగింది. యూపీఐ ట్రాన్సాక్షన్ల మీద ఫీజ్ విధిస్తే, యూపీఐ వాడడాన్ని ఆపేస్తామని 75 శాతం మంది ప్రజలు తేల్చిచెప్పారని ఆ సంస్థ వెల్లడించింది. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి ఫీజులు విధించినా వ్యతిరేకిస్తామని ప్రజలు స్పష్టం చేశారు. కేవలం 22 శాతం మంది మాత్రమే యూపీఐ లావాదేవీలపై ఫీజు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తన రిపోర్ట్‌లో లోకల్ సర్కిల్స్ పేర్కొంది. సర్వే ఫలితాలను భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకికూడా అందజేస్తామని ఈ సంస్థ తెలిపింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఔఖఅఎ) డేటా ప్రకారం... 2023-24 ఆర్థిక సంవత్సరంలో, ఖఔఎ లావాదేవీల సంఖ్య 57 శాతం పెరిగింది, 13,100 కోట్లను దాటింది. ఆ ఏడాది ఖఔఎ లావాదేవీల సంఖ్య మొదటిసారిగా 131 బిలియన్లు దాటింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 84 బిలియన్లుగా (8,400 కోట్ల లావాదేవీలు) ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 139.1 లక్షల కోట్లుగా (ట్రిలియన్లు) ఉన్న లావాదేవీల మొత్తం విలువ, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 199.89 లక్షల కోట్లకు చేరుకుంది. 2022-23తో పోలిస్తే, 2023-24లో లావాదేవీల మొత్తం విలువ 44 శాతం పెరిగింది.

# కార్మిక హక్కులను హరించేలా కేంద్రం కుట్ర

**– బస్సు భవన్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో కార్మికుల నిరసన**



ముషీరాబాద్: కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా కుట్ర పన్నిందని ఆర్టీసీ కార్మికుల సంఘం ఎస్‌డబ్ల్యూఎఫ్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి అన్నారు. సోమవారం ఆల్ ఇండియా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బ్లాక్ డేకు పిలుపునివ్వగా, హైదరాబాద్ ముషీరాబాద్‌లోని తెలంగాణ ఆర్టీసీ బస్సు భవన్ వద్ద కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో కార్మికులు ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా వీఎస్ రావు మాట్లాడుతూ.. కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో కార్మిక చట్టాలు సాధించుకున్నారని తెలిపారు. పీఎఫ్, ఈఎస్ఐ, వారాంతపు సెలవులు, కనీస వేతన హక్కు, యాజమాన్యంతో బేరసారాలాడే హక్కులను సాధించుకోగలిగామని గుర్తు చేశారు. ఇప్పుడు వీటి స్థానంలో వేతన కోడ్, వర్కింగ్ కండిషన్స్ కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్‌లుగా విభజించి కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టలలో మార్పులు చేయాలంటే పార్లమెంట్‌లో చర్చ జరిగి ఆమోదం పొందాల్సి ఉంటుందని, కోడ్‌ల రూపంలో అయితే ప్రభుత్వం ఎప్పుడు పడితే అప్పుడు మార్పులు చేసుకోవచ్చని ఈ పని చేస్తున్నదన్నారు. కోర్టులు కూడా జోక్యం చేసుకోకుండా ఉండేలా నిబంధనలు పెట్టడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్‌లు అమల్లోకి వస్తే యాజమాన్యం దయాదాక్షిన్యాలతో కార్మికులు బతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. చట్టాలు ఉన్నప్పుడే ఆర్టీసీలో యూనియన్లపై ఆంక్షలు విధించారని, కార్మికుల పక్షాన యాజమాన్యంతో మాట్లాడే పరిస్థితి లేకుండా పోయిందని వాపోయారు. అనంతరం ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ.. లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఆర్టీసీలో ఇప్పుడున్న దుర్భర పరిస్థితులు, బానిసత్వం, అణచివేత శాశ్వతమయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. కార్మిక చట్టాలు అమల్లో ఉండగానే కార్మికులు నేటికీ బానిసత్వంలోనే మగ్గుతున్నారని, ఇవి కూడా రద్దయితే కార్మికుల జీవితాలు ఏమైపోతాయో అని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా కార్మిక హక్కుల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికుల నాయకులు ఎంఎన్ రావు, ముషీరాబాద్ డిపో కార్యదర్శి లింగం, యాదయ్య చారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా డిజిటల్ కార్డులు

హైదరాబాద్: తెలంగాణలో సంక్షేమ పథకాలు అన్నింటినీ అర్హులకు మాత్రమే అందజేసేందుకు ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకురాబోతోంది. ఒక్క సంక్షేమ పథకాలే కాకుండా అన్ని ప్రభుత్వ చేపట్టే సంక్షమ కార్యక్రమాలన్నీ కూడా దానికే అనుసందానం చేయబోతోంది. టీపీసీసీ కొత్త చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించేందుకు కాంగ్రెస్ శాసనసభాపక్షం సమావేశమైంది. ఈ భేటీలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా త్వరలోనే డిజిటల్ కార్డులు తీసుకొస్తామన్నారు రేవంతం రెడ్డి. ప్రజల కోసం చేపట్టే ప్రతి కార్యక్రమం ఆ డిజిటల్ కార్డుకు అనుసంధానిస్తామన్నారు. ప్రతీ కుటుంబానికి ఓ కార్డు ఉంటుందని తెలిపారు. ఈ కార్డు ద్వారానే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతీ పథకం, పని జరుగుతుందని పేర్కొన్నారు. అంటే రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, కల్యాణ లక్ష్మీకార్డు అన్ని కూడా ఈ కార్డు ద్వారానే ఇస్తామని పేర్కొన్నారు. పథకాల అందజేసే కార్డుతోపాటు హెల్త్ కార్డు కూడా ఇవ్వబోతుమన్నామని తెలిపారు రేవంత్ రెడ్డి. ప్రతి వ్యక్తికీ ఒక్కో కార్డు ఇస్తామని వివరించారు. ఆ కార్డులో ఆ వ్యక్తికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ ఉంటుందని వెల్లడించారు. ఆ వ్యక్తి ఆసుపత్రిలో చేరితే దాని ఆధారంగానే చికిత్స ఉంటుందని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు రేవంత్ రెడ్డి. జనభాగణన పూర్తి అయితేనే బీసీ రిజర్వేషన్‌పై నిర్ణయం తీసుకోగలమని తేల్చి చెప్పారు. మరోవైపు ఎస్సీ రిజర్వేషన్‌లో సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామన్న రేవంత్... దీనిపో ఉత్తమ్‌కుమార్ రెడ్డి కమిటీ పరిశీలన చేస్తోందని వివరించారు.

మరోవైపు ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం చిత్తశుద్ధి పని చేస్తుందని రేవంత్ తెలిపారు. ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ కార్యక్రమాలు 9 నెలల్లో ప్రజలకు ఇచ్చామన్నారు. అయినా ప్రతిపక్షం బురదజల్లుతోందని వాటిని తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ప్రతి పనిలో ఎమ్మెల్యేలు, మంత్రులు జోక్యం చేసుకోవడంతో బీఆర్ఎస్‌ను ప్రజలు ఓడించారని గుర్తు చేశారు. ఉద్యోగుల బదిలీలు, ఇతర విషయాల్లో జోక్యం చేసుకోవద్దని సూచించారు. ఎమ్మెల్యేలు గుంపుగా సెక్రటేరియట్‌కు రావద్దన్నారు రేవంత్. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాల్సిన టైంలో మహేష్‌గౌడ్ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారని ఆయనకు అందరం సహకరించాలని కోరారు. ఏదో చేసి నాలుగోసారి కూడా అధికారంలోకి రావాలని మోదీ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వాటిని తిప్పికొట్టాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కష్టపడే వాళ్లకు గుర్తింపు ఉంటుందనేందుకు ఇప్పటి వరకు ప్రకటించిన నామినేటెడ్ పదవులే నిదర్శనం అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని వారి సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు రేవంత్ హితవుపలికారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు వారినికి రెండు సార్లు వారికి కేటాయించిన జిల్లాల్లో పర్యటించాలని సూచించారు. ప్రతి లీడర్ చాలా అప్రమత్తంగా ఉండాలని ప్రతిపక్షాల విమర్శలను సమర్థంగా తిప్పికొట్టాలని సూచించారు.

# యూట్యూబ్ న్యూస్ ఛానల్స్‌కు విధివిధానాలు ఉండాలి

హైదరాబాద్: యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపునకు సంబంధించి విధివిధానాలు ఉండాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సోమవారంనాడిక్కడ ఈ అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. సియాసత్ మేనేజింగ్ ఎడిటర్, ఎమ్మెల్సీ అమర్‌అలీఖాన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే శ్రీనివాస్, ముఖ్యమంత్రి సీపీఆర్వో అయోధ్యరెడ్డి, మీడియా అకాడమీ పూర్వాధ్యక్షులు అల్లం నారాయణ, ప్రముఖ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, కట్టా శేఖర్‌రెడ్డి, పద్మజా షా, ఎమ్ఏ మాజీద్, కరుణాకర్ దేశారు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు విరాహత్ అలీ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షులు సోమయ్య, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, పలు యూట్యూబ్ ఛానల్స్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పత్రికలకు ఆర్‌ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్‌కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ యాక్ట్ కింద నమోదు చేసుకోవడం యూట్యూబ్ న్యూస్‌చానెల్స్‌కి అవసరమని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్‌సైట్లకు కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయని గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపునకు సంబంధించి మరింత లోతైన చర్చ జరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్టులు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చునే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్‌స్క్రయిబర్స్, వ్యూస్‌ని ప్రధాన్యతగా తీసుకోరాదనీ, అవన్నీ అంగట్లో సరుకుల్లాగా విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. వ్యక్తిగత ఎజెండాలు, ద్వేషాలు, కక్షపూరిత ధోరణులతో సమాజాన్ని తప్పుతోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. ఎలాంటి చట్టబద్దత లేకుండా యూట్యూబ్ ప్లాట్‌ఫామ్‌లు సృష్టించి, హద్దు అదుపు లేకుండా చెలామణి అవుతున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మీడియా వ్యవస్థకు మచ్చ కలుగుతుందని, ఇందుకుగాను సంస్థ రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్, పోస్టల్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ లైసెన్స్, జీఎస్టీ రిజిస్ట్రేషన్, కార్యాలయ నిర్వహణ తీరు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించాలనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.




# తిరుమల లడ్డూలో పొగాకు

ఖమ్మం: తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వివాదం రగడ ఇంకా చల్లారకముందే.. భద్రాచలంలో మరోసారి టీటీడీ అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఖమ్మంకు చెందిన భక్తులు తిరుమలకు వెళ్లి ఇటీవలే సొంతూరికి చేరుకున్నారు. స్వామివారి ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారన్న వార్తలు రావడంతో.. వారు లడ్డూని ముక్కలు చేసి చూడగా.. అవాక్కయ్యే విషయం తెలిసింది. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ఏకంగా పొగాకు పొట్లం కనిపించింది. ఖమ్మంకు చెందిన పద్మావతి అనే మహిళ, కుటుంబ సభ్యులు ఈ నెల 19న తిరుమలకు వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. ఇంటికి వెళ్లాక ఇరుగు, పొరుగు వారికి, ఇంట్లోని వారికి ప్రసాదం పంచే క్రమంలో.. లడ్డూ ప్రసాదంలో పొగాకుతో ఉన్న పొట్లం కనిపించింది. దానిని చూసిన కుటుంబ సభ్యులంతా ఖంగుతిన్నారు. ఎంతో పవిత్రంగా భావించే శ్రీవారి ప్రసాదంలో పొగాకు రావడంతో.. వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లడ్డూలో కనిపించిన పొగాకును ఎవరో నమిలి, పేపర్లో చుట్టి లడ్డూలో పెట్టి చుట్టారని, ఇది చాలా దారుణమని వాపోయిందామె. ఇప్పటివరకూ 8 సార్లు తిరుమలకు వెళ్లామని, ఎప్పుడూ ఇలాంటి చేదు అనుభవం కలుగలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనిపై దృష్టిసారించి.. కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

తిరుమల లడ్డూల తయారీలో కల్తీ జరుగుతుందని వచ్చిన ఆరోపణలపై ఇప్పటికే కుంపటి రగులుతోంది. దానిపై సిట్ కూడా ఏర్పాటు చేశారు. అంతలోనే అదే తిరుమల లడ్డూలో పొగాకు ఉందన్న విషయం బయటికి రావడంతో.. మరో సంచలనానికి దారి తీసింది. స్వామివారి ప్రసాదం తయారు చేసేవారంతా చాలా నిష్టగా ఉంటారు. కొండపై ధూమపానం, మద్యపానం నిషేధం. ఆలయంలోకి ప్రవేశించేవారి వద్ద అలాంటివి ఏవి ఉన్నా వారికి ప్రవేశం ఉండదు. స్వామివారికి సంబంధించిన సేవలు చేసేవారికి ఈ నిబంధనలు కచ్చితంగా వర్తిస్తాయి. అలాంటిది.. స్వామివారి లడ్డూలో నమిలిన పొగాకును చుట్టి ఉంచడం కలకలం రేపుతోంది. ఇలాంటివి చూస్తుంటే స్వామివారి ప్రసాదం తినాలంటేనే భయమేస్తోందని వాపోతున్నారు. దీనికి కారకులెవరో టీటీడీ, ఏపీ ప్రభుత్వం తేల్చాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అమృత్ టెండర్లపై రచ్చ

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో అమృత్ టెండర్లపై రాజకీయ రచ్చ కొనసాగుతోంది. కేంద్రం అమలు చేస్తున్న అమృత్ పథకంలో భారీగా రేవంత్ బంధువులు అక్రమాలకు పాల్పడ్డారన్న కేటీఆర్ ఆరోపణలు పొలిటికల్‌గా కాక పుట్టించాయి. సీఎం బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన సంస్థకు అర్హతలు లేకుండా ఏకంగా రూ. 8,888కోట్ల విలువైన టెండర్‌ను అక్రమంగా కట్టబెట్టారని ఆరోపించారు. ఇందుకు సంబంధించి తన దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. అయితే కేటీఆర్ కామెంట్స్‌కు గట్టిగానే రియాక్ట్ అయ్యారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఆయన ఆరోపణలు నిజమని తేలితే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. అబద్ధమని తేలితే కేటీఆర్ రాజీనామా చేస్తారా? అని ఛాలెంట్ చేశారు. ఆరోపణలు నిరూపించకపోతే కేటీఆర్ చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. మరోవైపు అమృత్ టెండర్లలో కుంభకోణం జరిగిందని మరోసారి స్పష్టం చేశారు కేటీఆర్. మంత్రి పొంగులేటి సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని.. దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంలో కుంభకోణం జరగలేదంటే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఫైరయ్యారు.

దమ్ముంటే కేటీఆర్ తాను చేసిన ఆరోపణలు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. అలా చేస్తే తాము దేనికైనా సిద్ధమే అని సవాల్ విసిరారు. బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మడం లేదని.. అందుకే కేటీఆర్ ఇష్టమొచ్చినట్టు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ చేసిన ఆరోపణలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పొలిటికల్ ఫైట్ సరికొత్త టర్న్ తీసుకుంది. ఈ విషయంలో కేటీఆర్ దూకుడుగా ప్రదర్శిస్తుంటే? ఆయనకు కౌంటర్ ఇచ్చే విషయంలో కాంగ్రెస్ కూడా తగ్గేదేలే అన్నట్టుగా వ్యవహరిస్తోంది.

# రాష్ట్రంలో ఆనారోగ్యం...

**– గాంధీ ఆస్పత్ర ముట్టడికి బీఆర్ఎస్ యత్నం... నేతల అరెస్ట్**

హైదరాబాద్: హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పతి దగ్గర ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ గాంధీతో పాటు రాష్ట్రంలోని ఆస్పత్రుల స్థితిగతులను అధ్యయనం చేసేందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసింది. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ నేటి నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు సిద్ధమైంది. అయితే గాంధీ ఆస్పత్రిని సందర్శించాల్సి ఉండగా.. పోలీసులు ముందస్తుగా రాజయ్యతోపాటు కమిటీ సభ్యులను హౌస్ అరెస్ట్ చేశారు. రాష్ట్రంలో దిగజారిన వైద్య ఆరోగ్య పరిస్థితిపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలనే ఉద్దేశంతో వెళు ండగా పోలీసులు ముగ్గురు నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. అయితే విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో గాంధీ ఆస్పత్రికి తరలివెళ్లారు. ఈ నేపథ్యంలోనే ఆస్పత్రి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యేలు సంజయ్, గోపినాథ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో సీఎం డౌన్ డౌన్ అంటూ వారు నినాదాలు చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల సందర్శనకు వెళ్లి పరిస్థితులను పరిశీలిస్తామంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు భయపడుతుందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రాజకీయాల కోసం కాకుండా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వానికి సూచనలు ఇచ్చేందుకు నిపుణులైన డాక్టర్లుగా తాము గాంధీ ఆస్పత్రికి వెళ్తామంటే ప్రభుత్వం ఎందుకు ఆపుతుందని కమిటీలోని నాయకులు ప్రశ్నించారు. గాంధీ ఆస్పత్రిలో మా పార్టీ ప్రస్తావించిన మాతా శిశు మరణాల విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దాచిపెడుతుందా? లేదంటే తమ పరిపాలన వైఫల్యం బయటకు వస్తుందని భయపడుతుందా? అని నాయకులు అంటున్నారు. కాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్ విషయంపై మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రి పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ముగ్గురు డాక్టర్లతో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశామని కేటీఆర్ వెల్లడించారు. అయితే ఈ కమిటీ ఆస్పత్రుల్లో ఇబ్బందులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతుందన్నారు. కానీ నిపుణుల కమిటీ ఆస్పత్రిలోకి వెళ్లకుండా ప్రభుత్వం ఎందుకు అడ్డుపడుతుందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం దయనీయమైన స్థితిలో ఉందని, డెంగ్యూ వ్యాధులు ప్రభలుతున్నాయన్నారు. ఇలాంటి వాస్తవాలను ప్రభుత్వం ఎందుకు దాస్తుందో చెప్పాలని నిలదీశారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**